


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

- ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు

3

# అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ





- నిర్మాణ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం
- సీఆర్డీఏ సమావేశ నిర్ణయాలకు ఆమోదం
- భూకేటాయింపులు, రాయితీల కల్పనకు ఓకే
- 17మంది యావజ్జీవ ఖైదీలకు ప్రత్యేక క్షమాభిక్ష
- 248మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి

2

- వైఎస్సార్ జిల్లా పేరు వైఎస్సార్ కడప జిల్లాగా మార్పు
- పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు
- మహిళల రాత్రిపూట పనికి చట్టసవరణ
- రాత్రిపూట పనిచేసేచోట భద్రత, రవాణా సౌకర్యం
- కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి కొలుసు

## మంత్రులూ.. దూకుడు పెంచండి!

- ప్రజలతో మరింత మమేకమవ్వాలి

- సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

3

## ఆగస్ట్ 15నాటికి.. 15లక్షల 'బంగారు కుటుంబాలు'

*- 'మార్గదర్శి' నమోదు ప్రక్రియ వేగవంతం చేయండి*

*- అధికారులకు లక్ష్యం నిర్దేశించిన సీఎం చంద్రబాబు*

*- రాజధాని భూసేకరణ పీ4కు కేస్ స్టడీగా పేర్కొన్న సీఎం*

*- ఇప్పటివరకు 70 వేల కుటుంబాలకు పీ-4 సాయం*

3

## ప్రజా విప్లవంలో 'ఉన్మాదులు' కొట్టుకుపోయారు

- జూన్ 4ను చరిత్ర సృష్టించిన రోజుగా అభివర్ణించిన చంద్రబాబు

- రాష్ట్ర పునర్నిర్మాణానికే పనిచేస్తున్నామని ఉద్ఘాటన

2



5

## జగన్ రాక్షస పాలనపై సమర శంఖం

- యువగళం పుస్తకంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంస

- పవన్, ఇతర మంత్రులకు పుస్తకం ప్రతులు అందజేసిన మంత్రి లోకేష్

## మసూలా బీచ్ ఫెస్ట్‌తో పర్యాటకానికి ఊపు

- మంత్రి కొల్లు రవీంద్రకు యువనేత లోకేష్ అభినందనలు

- ప్రజలు భారీగా పాల్గొనాలని పిలుపు

4

## ప్రజాస్వామ్యానికి ఊపిరి పోసిన రోజు జూన్ 4

- సీఎం చంద్రబాబు కఠోరశ్రమతో ఏడాదిలోనే అభివృద్ధి పథంలో రాష్ట్రం

- ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

4

## 5 ఏళ్లలో సాధించలేని పెట్టుబడులు 11నెలల్లోనే సాధించాం!



- రూ.9.5లక్షల కోట్ల పెట్టుబడులు, 8.5లక్షల ఉద్యోగాలకు ఒప్పందం
- పరిశ్రమలు ప్రారంభమయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- ఒకవైపు పెట్టుబడుల ఆకర్షణ... మరోవైపు పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి
- ఉపాధి కల్పన మంత్రుల కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్

4

## ఆర్సీబీ సంబరాల్లో తీవ్ర విషాదం



- తొక్కిసలాటలో 11 మంది మృతి
- 50 మందికి పైగా గాయాలు
- మృతుల కుటుంబాలకు కర్ణాటక ప్రభుత్వం రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా
- మరో రూ.2లక్షలు ప్రకటించిన ప్రధాని

3

చైతన్యరథం

# అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ

- నిర్మాణ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం
- సీఆర్డీఏ సమావేశ నిర్ణయాలకు ఆమోదం
- భూకేటాయింపులు, రాయితీల కల్పనకు ఓకే
- 17మంది యావజ్జీవ ఖైదీలకు ప్రత్యేక క్షమాభిక్ష
- 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి
- వైఎస్సార్ జిల్లా పేరు వైఎస్సార్ కడప జిల్లాగా మార్పు
- పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు
- మహిళల రాత్రిపూట పనికి చట్టసవరణ
- రాత్రిపూట పనిచేసేచోట భద్రత, రవాణా సౌకర్యం
- కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి కొలుసు



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ సచివాలయంలో కేబినెట్ బుధవారం సమావేశమైంది. ఈ భేటీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద శ్రీకాకుళం జిల్లా ఉద్దానం, ఆదివాసీ ప్రాంతాలకు సురక్షిత తాగునీటి సరఫరాకు రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు మంత్రిమండలి ఆమోదించింది. అదేవిధంగా చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని 4 మండలాల్లో 533 నీటి కొరత ఉన్న జనావాసాల్లో కవరేజీ కోసం క్లస్టర్ ఆధారిత విధానంలో 15 వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు రూ.8.22 కోట్లు వయబిలిటి గ్యాప్ ఫండ్ విడుదలకు ఆమోదం తెలిపింది. దీంతో శ్రీకాకుళం జిల్లాలోని పలాస, వజ్రపుకొట్టూరు, కవిటి, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, మందస తదితర ఏడు మండలాల్లో, సీతంపేట మండలంలోని ఆదివాసీ ప్రాంతాలతో సహా 341 జనావాసాల్లోని 2.42 లక్షలమంది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుతుంది. అలాగే చిత్తూరు జిల్లా కుప్పం, గుడిపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాల్లోని 533 జనావాసాల్లోని 2.85 లక్షలమందికి పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి వస్తుంది. 2025 ఫిబ్రవరి 1నాటికి యావజ్జీవ ఖైదీలుగా శిక్ష అనుభవిస్తున్న 17మంది ఖైదీలకు ప్రత్యేక క్షమాభిక్ష మంజూరుకు హోంశాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెల్పింది. ఏపీఎస్పీఎఫ్‌లో 248 కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి కల్పించేందుకు, కానిస్టేబుళ్ల సంఖ్యను 248కి తగ్గించేందుకు హోంశాఖ ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది.

వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం. ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ స్థాపనకు ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం పిన్నమరెడ్డి పల్లి, నూగొండ పల్లి గ్రామాల్లో మొత్తం 94.497 ఎకరాల ప్రభుత్వ భూమిని హోంశాఖకు బదిలీ చేయడానికి రెవిన్యూ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఏలూరు జిల్లాలో నిర్మించతల పెట్టిన హైద్రాబాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు మాజీ ఐఏఎస్ కసరనేని దమయంతి దాన ప్రక్రియ ద్వారా ఇవ్వతల పెట్టిన పెడవేగి మండలం వంగూరు గ్రామంలోని 10.88 ఎకరాల భూమి బదలాయింపునకు స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మినహాయింపుపై రెవిన్యూ శాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం




తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రూ.10.54 లక్షల ట్రాన్స్‌ఫర్ డ్యూటీ మినహాయింపును హైద్రాబాద్ ఐ ఇనిస్టిట్యూట్ పొందనుంది.

ఫ్యాక్టరీల్లో మహిళా ఉద్యోగులకు ఇకపై రాత్రి పూట కూడా విధులు నిర్వహించేందుకు పూర్తి రక్షణతో చట్ట సవరణలు చేసింది. కార్మిక చట్టాలు సరళంగా ఉంటే పెట్టుబడులు కూడా అధికంగా వస్తాయని మంత్రి మండలి అభిప్రాయపడింది. ఫ్యాక్టరీల్లో పని చేసే మహిళలకు ప్రస్తుతం ఓవర్ టైం 50 లేదా 75 గంటలు మాత్రమే పని చేసే అవకాశం ఉండేది. ఇకపై మహిళలు క్వార్టర్‌లో 144 గంటలు ఓవర్ టైం చేసేందుకు నిబంధనలు మార్చుతూ చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ప్రోత్సహించడం కోసం నిబంధనలను సైతం సవరించామని స్పష్టం చేసింది. విశాఖపట్నంలోని హరిత హోటల్‌లో యాత్రీ నివాస్‌ను అధునీకరించేందుకు పర్యాటక రంగం చేసిన ప్రతిపాదనకు రూ.13.5కోట్లకు ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలోని హరిత హోటల్ ఆధునీకరణకు టూరిజం శాఖ ఇచ్చిన ప్రతిపాదనలకు సైతం ఆమోదించింది. గత ప్రభుత్వం హరిత హోటల్ అభివృద్ధి పనులకు రూ.4.5 కోట్లుగా నిర్ణయించి అంచనాలను రూ.13.5 కోట్లకు పెంచింది. దీంతో హరిత హోటల్ అభివృద్ధి కోసం రూ.13.50 కోట్ల నిధుల విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధానిలో క్వాంటం కంప్యూటర్, కృత్రిమ మేధ సంస్థల ఏర్పాటునకు మంత్రి మండలి ఆమోదించింది. క్వాంటం కంప్యూటర్, ఏఐ సంస్థల ఏర్పాటునకు అమరావతిలో 50 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్వాంటం కంప్యూటింగ్, ఏఐలో రాబోయే 5నుంచి 10 ఏళ్లలో ఏపీ నెంబర్ వన్ స్థానానికి చేరడమే లక్ష్యమని కేబినెట్ స్పష్టం చేసింది. క్వాంటం కంప్యూటింగ్, ఏఐ సంస్థల్లో స్కూళ్ల నుంచి యూనివర్సిటీ వరకు విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న విశాఖలో 5 లక్షల మందితో యోగా డే నిర్వహించాలని నిర్ణయించింది. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో అత్యధికమందితో యోగా చేయించి గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్కోటి చొప్పున ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎంఎస్ఎంఈ పార్కుల్లో మౌలిక సదుపాయాల కోసం అవసరమైన బడ్జెట్ విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఏడాదిలో 25 ఈ– కేబినెట్లు నిర్వహించినందుకు సీఎం చంద్రబాబుకు కేబినెట్ అభినందనలు తెలిపింది. అలాగే ఈ ఏడాది పాలనలో అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు కేబినెట్ అభినందించింది.

# ప్రజా విప్లవంలో ‘ఉన్మాదులు’ కొట్టుకుపోయారు

- జూన్ 4ను చరిత్ర సృష్టించిన రోజుగా అభివర్ణించిన చంద్రబాబు
- రాష్ట్ర పునర్నిర్మాణానికే పనిచేస్తున్నామని ఉద్ఘాటన




అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజుగా జూన్ 4ను అభివర్ణించారు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు. ప్రజా విప్లవానికి నియంతలు, ఉన్మాద పాలకులు కొట్టుకుపోయిన రోజుగా ప్రస్తావించారు. ఈ మేరకు ‘ఎక్స్’ వేదికపై పోస్టు పెడుతూ.. ‘అధికారం అహంతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు. సైకో పాలనకు అంతం పలికి.. ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు. ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో ఆంధ్ర రాష్ట్రం గెలిచిన రోజు.

ఏడాది క్రితం ప్రజలిచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతిరోజూ పని చేస్తున్నాం. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు పాలనను గాడిన పెట్టాం. సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధిని పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ, దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పునకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసువంచి నమస్కారాలు తెలియజేస్తున్నా. వచ్చే నాలుగేళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాం. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలు, నాయకులకు అభినందనలు.. ధన్యవాదాలు. జై ఆంధ్రప్రదేశ్.. జై జై ఆంధ్రప్రదేశ్!” అని సీఎం చంద్రబాబు నాయుడు ఆ పోస్టులో పేర్కొన్నారు.

## చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట విచారకరం

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించిన చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): కర్ణాటక రాజధాని బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో చాలామంది ప్రాణాలు కోల్పోయిన ఘటన తనను బాధించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ఈమేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు.

# మంత్రులూ.. దూకుడుపెంచండి!


## ప్రజలతో మరింత మమేకమవ్వాలి - సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయంటూ మంత్రులవద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు నేరస్తుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్తుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకు పోతున్నారో అర్థం కావట్లేదని పరోక్షంగా వైసీపీ నేత వైఎస్ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాది పరిపాలన అంతా బాగుందన్నారు. అయితే, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపు నిచ్చారు. మరింత దూకుడుపెంచి ప్రజలతో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. తప్పు చేసిన వారు శిక్షనుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగుతోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు చూపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంతమందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటినుంచి మహానాడు నిర్వహిస్తున్నారని గుర్తు చేసుకున్నారు. ఈసారి వాతావరణం బాగా అనుకూలించిందని, ఇదివరకు సమ్మర్‌లో అందరూ అల్లాడిపోయేవారమని గుర్తు చేసుకున్నారు. ఈసారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తల హాజరు బాగుందని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు.

### సీఎంకు మంత్రుల అభినందనలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య



సమన్వయం బాగా ఉందని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పీ-4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గాలకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయమాల్యలాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్, మిథున్‌రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు.

కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు.

గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేయటంతో.. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

## ఆగస్ట్ 15నాటికి..

# 15లక్షల 'బంగారు కుటుంబాలు'



- 'మార్గదర్శి' నమోదు ప్రక్రియ వేగవంతం చేయండి
- అధికారులకు లక్ష్యం నిర్దేశించిన సీఎం చంద్రబాబు
- రాజధాని భూసేకరణ పీ4కు కేస్ స్టడీగా పేర్కొన్న సీఎం
- ఇప్పటివరకు 70 వేల కుటుంబాలకు పీ-4 సాయం

అమరావతి (చైతన్య రథం): జీరో పావర్టీ పీ-4 లక్ష్యంలో భాగంగా ఈ ఏడాది ఆగస్ట్ 15నాటికి రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన మార్గదర్శి రిజిస్ట్రేషన్, దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నాడు ఆర్థిక సంస్కరణల తర్వాత చేపట్టిన పీపీపీ విధానానికి కొనసాగింపుగానే నేడు పీ-4 విధానం తీసుకువచ్చామన్నారు. బుధవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో జీరో పావర్టీ పీ-4పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... స్మార్ట్ ఏపీ ఫౌండేషన్‌ను స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్‌గా మార్చాలని నిర్దేశించారు. అమరావతి పీ-4కి కేస్ స్టడీగా నిలుస్తుందని, రాజధాని నిర్మాణంలో 29 వేలమంది రైతులను భాగస్వాములు చేయడం ద్వారా వారికి సంపద సృష్టి జరిగేలా చేశామని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రతి బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకుని వారి ఉన్నతికి కృషి చేసేలా చూడాలన్నారు. ప్రతి 10 రోజులకు ఒకసారి పీ-4 పురోగతిని సమీక్షిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు అధికారులు రూపొందించిన పీ-4 లోగో డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలించారు.

### పీ-4కు భాగస్వాముల సహకారం

పీ-4 కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించేందుకు మిలాప్, ప్రాజెక్ట్ డీప్, రంగ్‌దే, భార్గోవంటి సంస్థలు భాగస్వాములుగా సహకారం అందించేందుకు ముందుకువచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో 19,15,771 బంగారు కుటుంబాలుగా నమోదు కాగా... వీరిలో ఇప్పటివరకు 70,272 కుటంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని వివరించారు. వీరిలో అత్యధికంగా 26,340 బీసీ కుటుంబాలు, 14,024 ఎస్సీ కుటుంబాలు, 13,115 ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని తెలిపారు.

# ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

## - ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): జూన్ 4.. ప్రజాతీర్పు దినం సందర్భంగా అందరికీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజల ఆకాంక్షలు ఘన విజయం సాధించాయి. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు. ప్రజా తీర్పు మా కూటమి బాధ్యతను మరింత పెంచింది.



చంద్రబాబు పాలనానుభవం, పవనన్న ఆశయానికి ప్రధాని మోదీ ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైంది. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఇదే స్ఫూర్తితో మాకు అండగా నిలుస్తారని కోరుతున్నాను. ప్రజా తీర్పుదినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.

# ఎస్పీ బాలుకు సీఎం నివాళి

అమరావతి (చైతన్య రథం): గాన గంధర్వుడు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'సినీ వినీలాకాశంలో ధ్రువతారగా వెలిగి, తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాడిన పాటలు తెలుగు భాష ఉన్నంత కాలం వినిపిస్తూనే ఉంటాయి. ఆ మధుర గాయకుడికి ఆయన జయంతి



సందర్భంగా మరొక్క మారు శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# 5 ఏళ్లలో సాధించలేని పెట్టుబడులు 11నెలల్లోనే తెచ్చాం

- రూ.9.5లక్షల కోట్ల పెట్టుబడులు, 8.5లక్షల ఉద్యోగాలకు ఒప్పందం
- పరిశ్రమలు ప్రారంభమయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- ఒకవైపు పెట్టుబడుల ఆకర్షణ... మరోవైపు పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి
- ఉపాధి కల్పన మంత్రుల కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్




అమరావతి (చైతన్యరథం): అయిదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో సాధించలేని పెట్టుబడులను చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం 11నెలల్లో సాధించిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి, ఉపాధి కల్పన మంత్రుల కమిటీ చైర్మన్ నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి నివాసంలో బుధవారం మంత్రి లోకేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 20లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు రూ.9.20 లక్షల కోట్ల విలువైన 78 భారీ పరిశ్రమలు, రూ.13,895 కోట్ల విలువైన 1,19,580 చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 8.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. రాష్ట్రంలో భారీపెట్టుబడులు, అత్యధిక ఉద్యోగాల కల్పించేందుకు ముందుకు వచ్చిన ఎన్‌టీపీసీ, బిపిసిఎల్, రిలయన్స్, టాటా పవర్ వంటి సంస్థలకు పరిశ్రమలవారీగా ఈడిబిలో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ (పిఎంయు)లను ఏర్పాటుచేసి, పరిశ్రమ స్థాపించేవరకు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

### వాట్సాప్ గవర్నెన్స్‌తో అనుసంధానం

పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు సంబంధించి భూమితోపాటు ఇతర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలనిన్నారు. అతిపెద్ద తీరప్రాంతం కలిగిన మన రాష్ట్రంలో పర్యాటకరంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, బీచ్ టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. విశాఖలో ఒబెరాయ్, వరణ్ బీచ్ శాండ్స్ వంటి స్టార్ హెూటళ్ల నిర్మాణాలకు అవసరమైన అనుమతులతోపాటు ప్రభుత్వపరంగా పవర్, వాటర్ వంటి సదుపాయాలను సమకూర్చాలన్నారు. రాష్ట్రంలో బీచ్ శ్యాండ్, కోల్ గ్యాసిఫికేషన్ మైనింగ్ రంగాల్లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను అన్వేషించాలని సూచించారు. రాష్ట్రానికి కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన మానవవనరులను సమకూర్చేందుకు యువతకు నైపుణ్యశిక్షణ అందించాలని, స్కిల్ ఎకోసిస్టమ్ కల్పించాలన్నారు. బిసిసిఐ సహకారంతో అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వరల్డ్ క్లాస్ స్టేడియం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని, దీనిద్వారా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేందుకు వీలుగా వాట్సాప్ గవర్నెన్స్‌తో అనుసంధానం చేయాలని మంత్రి లోకేష్ సూచించారు.

### ప్రాజెక్టుల ప్రారంభానికి వేగవంతంగా చర్యలు

చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ)ల ద్వారా ఎక్కువమందికి ఉపాధి లభించే అవకాశమున్నందున ఆ పరిశ్రమలకు పెట్టుబడుల మద్దతు కోసం పిఎంఇజిపి (Prime Minister Employment Generation Programme)తో అనుసంధానం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఒకవైపు పెట్టుబడుల ఆకర్షణతోపాటు మరోవైపు ఆయా ప్రాజెక్టుల ప్రారంభానికి వేగవంతంగా చర్యలు చేపటాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అనుసరిస్తున్నామని, వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఆసక్తి ఉన్న కంపెనీలతో నేరుగా సంప్రదింపులు జరపాలని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగూరి నారాయణ, కందుల దుర్గేష్, టిజి భరత్, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, టూరిజం శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్, NREDCAP విసి అండ్ ఎండి కమలాకర్ బాబు, గనులశాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మసూలా బీచ్ ఫెస్ట్‌తో
# పర్యాటకానికి ఊపు

**- మంత్రి కొల్లు రవీంద్రకు యువనేత లోకేష్ అభినందనలు**

**- ప్రజలు భారీగా పాల్గొనాలని పిలుపు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర పర్యాటక రంగానికి ఊపునిచ్చేలా మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో గురువారం నుంచి నాలుగు రోజుల పాటు కనీవినీ ఎరుగని రీతిలో మసులా బీచ్ ఫెస్ట్-2025 నిర్వహణకు శ్రీకారం చుట్టిన ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. సౌత్ ఇండియాలోనే అతిపెద్ద ఫెస్ట్‌గా మసూలా బీచ్ ఫెస్ట్‌ను తీర్చిదిద్దేందుకు మంత్రి కొల్లు రవీంద్ర చేస్తున్న కృషి ఆదర్శనీయమన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి ద్వారా యువతకు విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. కొల్లు రవీంద్ర స్ఫూర్తితో తీరప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఇతర ఎమ్మెల్యేలు కృషిచేయాలని కోరుతున్నా. పండుగ వాతావరణంలో జరుగనున్న మసులా బీచ్ ఫెస్ట్‌లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## నరసన్నపేట - ఇచ్ఛాపురం
# 6 లైన్లుగా జాతీయ రహదారి

**- కేంద్రమంత్రి గడ్కరీకి రామ్మోహన్ నాయుడు వినతి**

న్యూఢిల్లీ (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి మౌలిక సదుపాయాల అంశాలపై కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల శాఖల మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించానని పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. గడ్కరీతో బుధవారం సమావేశమైన రామ్మోహన్‌నాయుడు ఆ వివరాలను ఎక్స్‌లో పంచుకున్నారు. శ్రీకాకులళం జిల్లాలో నరసన్నపేట నుంచి ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారిని 6 లైన్లుగా విస్తరించాలని కోరానని తెలిపారు. ప్రాంతీయ అనుసంధానం, ఆర్థికాభివృద్ధికి ఈ రహదారి అత్యంత కీలకం అన్నారు. పాతపట్నం వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి యాక్సెస్ విషయాన్ని కూడా వివరించానని తెలిపారు. మా ప్రతిపాదనలపై గడ్కరీ సానుకూలంగా స్పందించారన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్రం చూపుతున్న చొరవకు రామ్మోహన్‌నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి ఊపిరి పోసిన రోజు జూన్ 4

- సీఎం చంద్రబాబు కఠోరశ్రమతో ఏడాదిలోనే అభివృద్ధి పథంలో రాష్ట్రం
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం
- ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు
- ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు తెలిపిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు
- రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి
- తెలుగువారి కీర్తిని మరోసారి ప్రపంచానికి చాటుదామని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపు



అమరావతి(చైతన్యరథం): ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు అఖండ మెజారిటీతో అధికారం అప్పగించి జూన్ 4వ తేదీకి సంవత్సరం పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో తిరిగి ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిన మహత్తర ఘట్టాన్ని స్మరించుకుంటున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజా స్వామ్యానికి మార్గదర్శకంగా నిలిచిన రోజుగా జూన్ 4ను ఆయన అభివర్ణించారు. గత ఏడాది జూన్ 4వ తేదీన వెల్లడైన ఎన్నికల ఫలితాల్లో అప్పటి అధికార వైసీపీని ప్రజలు కూకటి వేళ్లతో పెకిలించి ఎన్డీఏ కూటమికి అఖండ మెజారిటీతో అధికారం అందించిన విషయం తెలిసిందే. ప్రజాతీర్పు వెల్లడై ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల మద్దతుతో వచ్చిన విశ్వాసం, అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వ తపన విజయాల వనరుగా మారిందన్నారు. ఇది కేవలం పాలన కాదు ఇది ఒక శ్రద్ధ, ఒక సంకల్పం, ఒక ప్రజా పోరాట ఫలితం. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం అభివృద్ధి, సమగ్ర ప్రగతి, ఆర్థిక పురోగతి, పారదర్శక పాలనతో అనేక విజయాలను సాధించింది. ఈఏడాది ప్రజల విశ్వాసానికి తగిన విధంగా రాష్ట్ర పునఃనిర్మాణానికి ప్రభుత్వం పూనుకుంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించేందుకు ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజు. ఇది కేవలం కూటమి ప్రభుత్వానికి పట్టంకట్టిన రోజు మాత్రమే కాదు.. జనసామాన్యానికి సేవ చేయాలనే సంకల్పానికి స్వరం ఇచ్చిన రోజుగా మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### ఏడాదిలో ఎన్నో విజయాలు

రాష్ట్రంలో ఏశాఖలో చూసినా అప్పులు, సమస్యలు తప్పించి ఆదాయం వచ్చే వనరులు ఏమీ లేని దశలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆయన అనుభవం, కఠోర కష్టంతో తొలి ఏడాదిలోనే 700లకు పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన హామీలను అమలు చేసింది. తొలి మాసంలోనే రూ.3 వేలు పెన్షన్‌ను రూ.4వేలకు పెంచాం, పేదవారి ఆకలి తీర్చేందుకు 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించాం, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ ప్రకటించాం. రికార్డు స్థాయిలో 54 లక్షల ధాన్యం సేకరించి, 24గంటల్లోనే డబ్బులు చెల్లించాం, 20 వేల కి.మీ రోడ్లక్లు మరమత్తులు చేసి గుంతల రహిత రోడ్లుగా తీర్చిదిద్దాం. ప్రజా రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభించాం. అతి భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ఆధునిక సాంకేతికతతో వ్యవసాయ రంగంలో నూతన వెలుగులు నింపాం. మత్స్యకార భరోసా కింద రూ.20వేలు వేట నిషేధ భృతి అందిస్తున్నాం. సేద్యానికి ఉచిత విద్యుత్, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీణీ చేశాం. రూ.9.40 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించి 6లక్షల ఉద్యోగాలు తీసుకొచ్చాం. ఇలా ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం కూటమి ప్రభుత్వం అమలు చేసుకుంటూ పనిచేస్తోంది. నేడు పల్లెల్లో పండుగ వాతావరణం ఏర్పడింది. గ్రామాలు అభివృద్ధి పథాన నడుస్తున్నాయి. పచ్చని పైరు గాలికి ఊగుతున్నట్లు చిరునవ్వుతో రైతుల ముఖాలు వెలుగుతున్నాయి. రాత్రివేళ ఆడబిడ్డలు క్షేమంగా ఇంటికి వెళ్తున్నారు. యువత మత్తుపదార్థాలకు దూరమయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుతున్నాయి. పాలనలో మన మిత్ర-వాట్సాప్ గవర్నెన్స్, డ్రోన్ వినియోగాలు వంటి నూతన సంస్కరణలను ఆవిష్కరించాం. ఈ విజయాలు కేవలం ప్రభుత్వం సాధించినవే కాదు.. ప్రజల భాగస్వామ్యంతో సాధించిన విజయాలు. రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు తెలిపిన ప్రజలకు నా ప్రత్యేక ధన్యవాదాలు. మీ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అవిశ్రాంతంగా పని చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు ఉద్ఘాటించారు.

చైతన్యరథం

# జగన్ రాక్షస పాలనపై సమర శంఖం

- **యువగళం పుస్తకంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంస**
- **పవన్, ఇతర మంత్రులకు పుస్తకం ప్రతులు అందజేసిన మంత్రి లోకేష్**






అమరావతి (చైతన్యరథం): జగన్ రాక్షస పాలనపై యువనేత లోకేష్ పూరించిన శంఖారావమే యువగళమని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అభివర్ణించారు. రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అందజేశారు. క్యాబినెట్ సమావేశం సందర్భంగా బుధవారం రాష్ట్ర సచివాలయంలో పవన్‌తోపాటు,ఇతర మంత్రులకు పుస్తకప్రతిని లోకేష్ అందజేశారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ... నాటి దుర్మార్గపాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమయిందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకికట్టినట్లుగా పుస్తక రూపంలో తెచ్చినందుకు లోకేష్‌ను ప్రశంసించారు. అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికి జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా యువనేత లోకేష్... పవన్ కళ్యాణ్‌తో పంచుకున్నారు.























# ప్రజాతీర్పును అవహేళన చేస్తున్న జగన్ రెడ్డి



- ఎవరు ఎవరికి వెన్నుపోటు పొడిచారో ఆత్మ పరిశీలన చేసుకోవాలి
- రాజకీయ పార్టీగా మనుగడ సాగించే అర్హత వైసీపీకి లేదు
- ఓట్లేసిన ప్రజలను పట్టించుకోని వైసీపీ ఎమ్మెల్యేలు ఆ పదవులకు అనర్హులు
- పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ధ్వజం

అమరావతి (చైతన్యరథం): ఒక రాజకీయ పార్టీగా రాష్ట్రంలో మనుగడ సాగించే అర్హత వైసీపీ ఎప్పుడో కోల్పోయిందని.. ఓట్లేసిన ప్రజలను పట్టించుకోనప్పుడు ప్రజా ప్రతినిధులుగా ఉండటానికి కూడా ఆ పార్టీ ఎమ్మెల్యేలు అర్హులు కాదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ధ్వజ మెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా తీర్పును అవహేళన చేసేలా.. అవమానించేలా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. ఎవరు ఎవరికి వెన్నుపోటు పొడిచారో జగన్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

భారత దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఎప్పుడూ ఇవ్వని విధంగా 93 శాతం స్ట్రైక్ రేట్‌తో 164 స్థానాలు ఎన్డీఏ కూటమికి ఇచ్చి ప్రజలు అఖండ విజయాన్ని అందించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఒక బాధ్యతగా భావించి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆశీస్సులతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి ఏడాది కాలంలో బలమైన పునాదులు వేయగలిగారు. ప్రజా తీర్పు వెలువడిన జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నిరసనలు తెలుపుతోంది. వెన్నుపోటు అంటే ఎవరు ఎవరికి వెన్నుపోటు పొడిచారు. ప్రజలు జగన్‌కు వెన్నుపోటు పొడిచారా? అంతకముందు ఐదేళ్లు జగన్ ప్రజలకు వెన్నుపోటు పొడిచారా? ఎన్డీఏ కూటమికి గత ఎన్నికల్లో కోటి 83 లక్షల మందికి పైగా ఓట్లు వేశారు. అంటే 55.2 శాతం మంది ప్రజలు ఓట్లు వేశారు. ఈ కోటి 83 లక్షల మంది ఇచ్చిన తీర్పును వెన్నుపోటు దినంగా చెప్పే జగన్ రెడ్డిని ఏమనాలి ? ఒక రాజకీయ పార్టీకి అధ్యక్షుడిగా ఉండి.. ఐదేళ్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి ప్రజాస్వామ్య తీర్పును అపహాస్యం చేసేలా, అవమానించేలా వ్యవహరిస్తున్నారని కాలవ మండిపడ్డారు.

### మద్యం స్కాంలో వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపే

జగన్ రెడ్డి మానసిక పరిస్థితి ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలి. జగన్ రెడ్డికి 2019లో ప్రజలు 151 స్థానాలు ఇచ్చి గౌరవించారు. మేము ఆరోజు వెన్నుపోటు అనలేదే? ప్రజాతీర్పును గౌరవించాం. ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించమని జగన్‌కు ప్రజలు అవకాశం ఇస్తే ఆయన చేసిన అకృత్యాలు ఎన్నో ఒక సారి మననం చేసుకోవాలి. జగన్ రెడ్డి అవినీతి, అసమర్థతకు, అన్యాయాలకు, అరాచకాలకు ఈ రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు ఎంతగా బలయ్యారో గుర్తు చేసుకోవాలి. ఐదేళ్ల విధ్వంసం, ఐదు సంవత్సరాల అరాచకం ఇప్పటికీ కళ్ల ముందు మెదలాడుతోంది. ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభమైన జగన్ రెడ్డి విధ్వంసకర పరిపాలనతో ఈ రాష్ట్రం ఎంతగా నష్టపోయిందో కళ్లారా చూశాం. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలపై దాడులు చేశారు. మద్యంలో వేల కోట్లు కొల్లగొట్టారు. ఈ కుంభకోణంలో రూ. 3వేల కోట్లు కమీషన్ల రూపంలోనే చేతులు మారాయని ఇప్పటికే సిట్ ప్రాథమికంగా నిర్ధారించింది. చాలా మంది జైలుకు వెళ్లారు. రిమాండ్ ఖైదీలుగా గడుపుతున్నారు. ఇంకా చాలా మంది విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ కుంభకోణంలో అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయి. అంతిమ లబ్ధిదారులు ఎవరు అనే విషయంలో అందరూ జగన్ రెడ్డి వైపు చూస్తున్న పరిస్థితి. జగన్ రెడ్డి నకిలీ మద్యానికి, జే బ్రాండ్లకు, నాసిరకం మద్యానికి వేల మంది చనిపోయింది వాస్తవం కాదా? దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారనేది వాస్తవం కాదా? దాంతో పాటు 70 వేల మంది వివిధ రోగాలతో ఇబ్బందులు పడుతుంది వాస్తవం కాదా? ప్రజల ఆరోగ్యాలతో పేదల ప్రాణాలతో ఐదు సంవత్సరాలు చెలగాటం ఆడిన వైసీపీ.. ప్రజా తీర్పు గౌరవించే సంస్కారం లేకుండా, వెన్నుపోటు దినమని ప్రకటించడం ఆ పార్టీ అధినేత మానసిక స్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవాలని కాలవ అన్నారు.

### సీమకు జగన్ చేసిందేమిటి?

రివర్స్ టెండర్ల పేరుతో పోలవరాన్ని నాశనం చేశాడు, కక్షతో రాజధాని అమరావతిని నాశనం చేశాడు. చివరకి ఏ ప్రాంతం నుండి వచ్చానని పదే పదే చెప్పుకుంటున్నాడో ఆ ప్రాంతానికి కూడా తీరని ద్రోహం చేశాడు. ఒక రకంగా చెప్పాలంటే రాయలసీమ ప్రజలను నయవంచన చేసిన వ్యక్తి జగన్ రెడ్డి. రాయలసీమ ప్రజలు కూడా దీన్ని అర్థం చేసుకోవాలి. రాయలసీమ ప్రాజెక్టులు ఒక్క అడుగు కూడా ముందుకు పడకుండా, ప్రాజెక్టులను వివాదాస్పదం చేసి సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి. రాయలసీమ బిడ్డనని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి.. రాయలసీమ నీటి ప్రాజెక్టులపై గత ఐదు సంవత్సరాల్లో సాధించిన పురోగతి ఏమిటని కాలవ ప్రశ్నించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి కుటుంబం మిగులు జలాల ఆధారిత ప్రాజెక్టులకు హక్కులు కోరబోమని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కు లేఖ ఇస్తే.. రోజుకు మూడు టీఎంసీలు శ్రీశైలం నుండి రాయలసీమకు మళ్లిస్తామని చెప్పి రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం పేరుతో రాయలసీమ నీటి హక్కులను అత్యంత వివాదాస్పదంగా మార్చిన వ్యక్తి జగన్ రెడ్డి. అవునో కాదో ప్రజలు ఆలోచన చేయాలి. 2014-2019 మధ్య కాలంలో రూ. 12 వేలకోట్ల నిధులను హంద్రి-నీవా, గాలేరునగరి ప్రాజెక్టులకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఖర్చు పెడితే. జగన్ రెడ్డి చేసిందేమిటి. సాగునీటి ప్రాజెక్టులను చతికిల పడేలా చేశాడు. తనసొంత జిల్లా కడపలో ఉక్కు పరిశ్రమను ఎందుకు జగన్ రెడ్డి స్థాపించలేక పోయాడు? ఈ రోజు మా నాయకుడు పది రోజుల్లో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభం అయ్యేలా చేస్తామని అదే గడ్డపై ప్రకటించాడు. ఒక నాయకుడికి చిత్త శుద్ధి ఉంటే, ప్రజల పట్ల బాధ్యత ఉంటే.. రాయలసీమ బాగుపడాలని శ్రద్ధ ఉంటే చేసే కార్యక్రమాలు ఎలా ఉంటాయో సీఎం చంద్రబాబును చూసి మనం నేర్చుకోవాలి. ఒక నాయకుడు ప్రజలు, పేదలు ఆ ప్రాంతం పట్ల బాధ్యతా రాహిత్యంగా, నిర్లక్ష్యంగా ఉంటే ఆ ప్రాంతం ఎంతగా నష్టపోతుందో.. 2019 -2024 మధ్య తీవ్రంగా దెబ్బతిన్న రాయలసీమ ప్రాంతమే దీనికి ఉదాహరణ అని కాలవ వివరించారు.

### ప్రజలు అన్నీ గమనిస్తున్నారు

ఇలాంటి విధ్వంసకర, వినాశకర పాలననుండి రాష్ట్రాన్ని ప్రజలు కాపాడుకున్న రోజును విద్రోహ దినంగా ప్రకటిస్తున్నారంటే వీళ్లను ఏమనుకోవాలి. వీళ్ల రాక్షస మనస్తత్వం, వీళ్ల సైకో మనస్తత్వం ఇంకా మారలేదు అనడానికి వాళ్లు ప్రకటించిన విద్రోహ దినమే పెద్ద ఉదాహరణ. ప్రజల తీర్పు మీకు విద్రోహ దినం అవుతుందా? మీ నమ్మక ద్రోహానికి, మీ నయవంచనకు రాష్ట్ర ప్రజలు సమాధి కట్టిన రోజు ఇది. రాష్ట్రాన్ని వైసీపీ కబంధ హస్తాలనుండి కాపాడుకున్న రోజు ఇది. అటువంటి రోజును విద్రోహ దినం అనడానికి వైసీపీకి ఎంత ధైర్యం? రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం ఎంత బాధ్యతారాహిత్యం. ఒక రాజకీయపార్టీగా ప్రజల కోసం ఏడాది కాలంగా వైసీపీ చేసిందేమిటి. చివరకు అత్యంత కీలకమైన అసెంబ్లీ సమావేశాలకు కూడా వైసీపీ ఎమ్మెల్యేలు రావడం లేదని కాలవ తప్పుబట్టారు. ప్రజా ప్రతినిధులుగా ఉండటానికి వైసీపీ ఎమ్మెల్యేలు అర్హులా? ఓట్లేసిన ప్రజల బాధలు వారి సమస్యలు, ఆ నియోజకవర్గ స్థితిగతులు చర్చించడానికి అత్యున్నతమైన ప్రజా వేదిక అసెంబ్లీ.. అట్లాంటి అసెంబ్లీకే డుమ్మా కొడుతూ.. దొంగచాటుగా వచ్చి సంతకాలు పెట్టి వెళ్తున్నారంటే.. వైసీపీ ఎమ్మెల్యేలు బాధ్యతా రాహిత్యాన్ని అర్థం చేసుకోలేనంత అమాయకులు కాదు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు. ఇప్పటికే తిరుగులేని తీర్పుతో వైసీపీని లాగి చెంపదెబ్బలు కొట్టారు రాష్ట్ర ప్రజలు. అలాంటి ప్రజల పట్ల మీరు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారంటే ఒక రాజకీయ పార్టీగా వైసీపీ ఈ రాష్ట్రంలో మనుగడ సాగించే అర్హత ఎప్పుడో కోల్పోయింది. పది లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి, అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసి, రాజ్యంగ వ్యవస్థలను రాజకీయ అవసరాలకోసం విచ్చలవిడిగా దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి పోయినా.. వైసీపీ దుర్మార్గాలకు బలైపోయిన ఈ రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేష్ మళ్లీ ప్రగతి పట్టాలపై పరుగులు తీయిస్తున్నారని కాలవ స్పష్టం చేశారు.

### సంక్షమం, అభివృద్ధి సమాంతరంగా..

ఈ సంవత్సర కాలంలో జరిగిన కార్యక్రమాలు చూస్తే.. కూటమి ప్రభుత్వం 64 లక్షల మందికి పెన్షన్‌లు ఇవ్వడంతో పాటు ఒకేసారి పింఛన్ ను రూ 3వేల నుండి రూ. 4 వేలు చేసింది. రూ. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటీఫికేషన్ ఇచ్చింది. అత్యంత క్రూరచట్టమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తొలిసమావేశంలో రద్దు చేసింది. అలాగే దీపం పథకం క్రింద 93 లక్షల మంది మహిళలకు ప్రతి ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తోంది. రూ.12 వేల కోట్ల మేర కేంద్ర సహాయం సాధించి పోలవరం ప్రాజెక్ట్‌ను పరుగులు తీయిస్తోంది. రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభాన్ని ఒక పండుగలా చేసింది. రూ. 40 వేల కోట్లకు పైగా పనులకు నిర్దిష్ట కార్యాచరణ నిర్ణయించడంతో పాటు పనులను ప్రారంభించింది. ఇవే కాకుండా.. దాదాపు 20 వేల కిలోమీటర్ల రోడ్లను బాగు చేసింది. ఒకే రోజు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి వేల కోట్ల రూపాయాలతో సిమెంట్ రోడ్లు వేసి ప్రజల బాగోగులు చూస్తున్న ప్రభుత్వం మాది. దాదాపు రూ. 1600 కోట్లకుపైగా 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు అందజేసింది. ఒక వైపు శిష్ట రక్షణ, మరోవైపు దుష్ట శిక్షణ చేస్తున్నప్రభుత్వం మాది. ఎవరైతే గడిచిన వైసీపీ పాలనలో తప్పుడు పనులు చేశారో.. ప్రజాధనాన్ని స్వాహా చేశారో.. విచ్చలవిడిగా ప్రజల్ని ఇబ్బంది పెట్టారో వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్న ప్రభుత్వం ఇది. అలాగే సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. అభివృద్ధిలో ఎక్కడా తగ్గకుండా.. రూ. 7 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుని 6 లక్షలకు పైగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కాలవ వివరించారు.

### నిత్యం విషం చిమ్మటమే పని

ఆర్సెల్లార్ మిట్టల్ వంటి ఉద్దండ సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయి. రాయలసీమ నుండి ఉత్తరాంధ్ర వరకు విద్యుత్ వెలుగులు నింపడానికి లక్షల కోట్ల పెట్టుబడులకు క్లీన్ ఎనర్జీ పాలసీ కింద సీఎం చంద్రబాబు ప్రభుత్వం రప్పిస్తోంది. కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేని దయనీయమైన పరిస్థితుల్లో మగ్గిపోతున్న హంద్రీనీవా పథకానికి జవసత్వాలు ఇచ్చి పనులు పరుగులు పెట్టిస్తోంది. ఇన్ని మంచి పనులు చేస్తుంటే, బాధ్యతగా పరిపాలన చేస్తుంటే ప్రజా ప్రభుత్వంపై నిత్యం విషం చిమ్మడం సమంజమేనా? ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఎందుకు ఇవ్వలేదనే ఆత్మ విమర్శ జగన్ మోహన్ రెడ్డి కానీ, వైసీపీ నేతలు కానీ ఈ ఏడాది కాలంలో చేసుకున్నారా అని అడుగుతున్నా? నిత్యం అసత్యాలను పదేపదే వల్లెవేయడం. సోషల్ మీడియాను దుర్వినియోగం చేయడం. అసభ్యకరమైన వ్యాఖ్యలతో అవతలవారి మనోభావాలని దెబ్బతీయడం ఇదేనా మీ సంస్కృతి, మీ సంస్కారం. దీనికేనా ఒక రాజకీయ పార్టీగా మీరు ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. అసెంబ్లీకి రాని వైసీపీ ఎమ్మెల్యేలు, ప్రజలు పట్ల బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్న వైసీపీకి శాశ్వతంగా చరమగీతం పాడాల్సిన సమయం వచ్చింది. వైసీపీని ఇప్పటికే ప్రజలు ఓట్లద్వారా చీత్కరించుకున్నారు. ఇంకా వైసీపీ నేతలు ఇలాగే కొనసాగితే ప్రజల ఆగ్రహానికి మరింతగా గురికాక తప్పదని కాలవ హెచ్చరించారు.

# ప్రజాతీర్పును అవమానిస్తున్న జగన్ రెడ్డి



**- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపాటు**

నెల్లూరు (చైతన్యరథం): జూన్ 4.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తిరిగి ఊపిరి పోసుకున్న రోజని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నమోదైన అక్రమ కేసుకు విచారణకు బుధవారం నెల్లూరు జిల్లాలోని రైల్వే కోర్టుకు సోమిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో తన మీద 18 కేసులు పెట్టారని.. సంబంధం లేని కేసులో ముద్దాయిగా కోర్టుకు హాజరయ్యానని అన్నారు. వైఎస్సార్, జనార్దన్ రెడ్డి సీఎంలుగా ఉన్న సమయంలో కూడా తనపై మీద కేసులు నమోదు కాలేదని తెలిపారు. రూ.43 వేల కోట్ల అక్రమస్తుల కేసులో జగన్ ముద్దాయి అని.. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని సంపాదించారని ఆరోపించారు. కాంగ్రెస్‌ను అడ్డం పెట్టుకుని వేల కోట్లు సంపాదించి.. అదే కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారంటూ జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. ఇప్పుడు తన అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పు వెల్లడైన రోజును వెన్నుపోటు దినోత్సవంగా జరుపుతూ ప్రజలను జగన్ అవమానిస్తున్నాడని సోమిరెడ్డి తప్పుబట్టారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనత జగన్‌ది అని విమర్శించారు. పోలీసు కానిస్టేబుల్‌ను చంపబోయిన రౌడీ షీటర్‌ను జగన్ పరామర్శించడం సిగ్గుచేటని మండిపడ్డారు. దొంగల పార్టీగా వైస్సార్సీపీకి పేరు మార్చుకోవాలంటూ హితవు పలికారు. వైసీపీ హయాంలో కరోనా సమయంలో మాస్కులు అడిగిన దళిత డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలు పెట్టి, వేధిస్తే ప్రాణాలు తీసుకున్న ఆయన కుటుంబాన్ని జగన్ పరామర్శించలేదని.. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన డ్రైవర్‌ను చంపితే పరామర్శకు పోలేదన్నారు. జూన్ 4న రాష్టానికి మరోసారి స్వాతంత్ర్యం వచ్చిందని.. ప్రజాస్వామ్యం బతికిన రోజని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభివర్ణించారు.

చైతన్యరథం

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

***- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి***



అమరావతి (చైతన్యరథం): దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమాలు తెలుగు అనువాదం పుస్తకాన్ని వెలగపూడి సచివాలయంలో బుధవారం మంత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ.. దివ్యాంగుల హక్కుల చట్టం, 2016, ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల నిబంధనలపై సమగ్ర సమాచారాన్ని తెలుగులో అనువదించడం అభినందనీయం అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం.. భారతదేశంలో దివ్యాంగుల హక్కులను పరిరక్షించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్న అద్భుతమైన ఒక మైలు రాయి అన్నారు. ఈ చట్టం దివ్యాంగులు నిత్యం ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరించడానికి, సమాజంలో వారి పూర్తి ప్రభావంతమైన భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ పుస్తక రచయిత అవధానం లక్ష్మీ నరసింహ తమదైన శైలిలో ఈ పుస్తకాన్ని తెలుగులో అనువదించారు. ఈ పుస్తకం దివ్యాంగుల హక్కుల చట్టంలోని అంశాలన్నిటినీ తెలుసుకోవడానికి, అర్థం చేసుకొనడానికి అవకాశం కల్పిస్తుంది.కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం, సాధికారత కోసం నిబద్ధతతో పని చేస్తోందని మంత్రి డోలా తెలిపారు.

# వైద్య సిబ్బంది బదిలీలు, కౌన్సిలింగ్‌పై కార్యాచరణ సూత్రాలు

***- దంపతులు ఒకే చోట పనిచేసేలా వెసులుబాటు***

అమరావతి (చైతన్యరథం): వైద్యారోగ్య శాఖలో సాధారణ బదిలీ ప్రక్రియలో ఐచ్ఛిక స్థానాల ప్రాధాన్యతలు తెలియజేసే గడువు బుధవారంతో ముగిసినందున తదుపరి కౌన్సిలింగ్‌తో పాటు బదిలీలు చేపట్టాల్సిన ప్రక్రియపై మంత్రిత్వ శాఖ స్పష్టతనిచ్చింది. ఈ విషయంపై విభాగాధిపతులతో బుధవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు రెండు గంటల పాటు చర్చించి రూపొందించిన కార్యాచరణ సూత్రాలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు.

జిల్లా స్థాయి నుంచి విభాగాధిపతుల వరకు ఈ బదిలీ ప్రక్రియలో పాల్గొనే అధికారులంతా ఒకే స్పష్టమైన అవగాహనతో బదిలీలపై ఆయా స్థాయిల్లో పారదర్శకంగా, సహేతుకమైన నిర్ణయాల్ని తీసుకునేందుకు కొన్ని కార్యాచరణ సూచనల్ని రూపొందించారు.



1) ప్రస్తుతం ఒకే చోట పనిచేస్తున్న దంపతుల్లో ఒకరైనా అదే చోట ఐదేళ్లలోపు పనిచేసి ఉంటే వారిని అదే చోట కొనసాగించవచ్చు
2) బదిలీల నిర్ణయాల్లో మొదట ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసిన వారి బదిలీ స్థానాలపై నిర్ణయం తీసుకోవాలి
3) ఆ తరువాత 2 నుండి ఐదేళ్లలోపు ఒకే చోట పనిచేసిన వారి బదిలీలపై వారి ఐచ్ఛికాల్ని బట్టి కొత్త స్థానాలపై నిర్ణయాలు తీసుకోవాలి
4) ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి వారు సూచించిన స్థానాల్లో పోస్టింగ్ లభించకపోతే వారికి కౌన్సిలింగ్ చేపట్టాలి
5) 2 నుండి ఐదేళ్ల లోపు ఒకే చోట పనిచేసి, వారు కోరుకున్న చోట బదిలీ దొరకకపోతే వారిని ప్రస్తుత స్థానాల్లో కొనసాగించాలి
6) కాంట్రాక్టు నియామకాలతో రెగ్యులర్ పోస్టుల్లో పనిచేస్తున్న వారు ప్రస్తుతానికి యథావిధిగా కొనసాగుతారు. ఆ రెగ్యులర్ స్థానాలు ఖాళీలుగా పరిగణించరు.

**ప్రకటించని ఖాళీ స్థానాలు**

వివిధ విభాగాల్లో వివిధ స్థాయిల్లో ప్రస్తుత సాధారణ బదిలీల నిమిత్తం ప్రకటించని ఖాళీల గురించి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు వాకబు చేశారు. ఇందుకు స్పందిస్తూ విభాగాధిపతులు (హెచ్వోడీలు) తెలిపిన వివరాలు

1) వైద్య కళాశాలల్లో జాతీయ వైద్య సంఘం( ఎన్ఎంసి) నిబంధనల మేరకు వైద్య అధ్యాపకులను కొనసాగించేందుకు కొన్ని ఖాళీలను చూపలేదు
2) పిపిపి విధానంలో నిర్వహించాల్సిన వైద్య కళాశాలల్లో గతంలో నియమించిన వారిని రీడిప్లాయ్‌మెంట్ చేయాల్సిన అవసరాల దృష్ట్యా మరికొన్ని ఖాళీలను ప్రకటించలేదు

ఒకే చోట ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన దాదాపు అందరికీ కొత్త స్థానాలకు బదిలీ చేసే వీలుంటుందని, అలా కుదరని కొన్ని సందర్భాల్లో తగు కారణాల్ని పరిశీలించి నిర్ణయాన్ని తీసుకుంటామని శ్రీ కృష్ణబాబు తెలిపారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ**



అమరావతి (చైతన్యరథం): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి యూనిట్‌లో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు. ప్రతి పర్యాటక కేంద్రాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో పర్యావరణ పరిరక్షణను ఒక సంకల్పంగా తీసుకుని రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆయన ప్రేరణతో ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న పర్యాటకాభివృద్ధి సంస్థ.. ఒక యూనిట్ – ఒక మొక్క – ఒక హరిత బాధ్యత" అనే నినాదంతో ఒక వినూత్న పథకాన్ని ప్రారంభించిందన్నారు. మన పర్యాటక స్థలాలు భద్రంగా, ఆకర్షణీయంగా ఉండాలంటే ఆరోగ్యవంతమైన పర్యావరణం అనివార్యం అన్నారు. ఇవాళ ఒక మొక్కను నాటడం ద్వారా మనం భవిష్యత్ తరాలకు జీవనయోగ్యమైన ప్రకృతిని అందించగలమని గుర్తించాలి. ఇది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు. ఇది మనందరి సామూహిక కర్తవ్యం. పర్యాటక అభివృద్ధి అంటే కేవలం భవనాలు కట్టడం కాదు. ప్రకృతిని కాపాడే పనులు చేయడం కూడా అనివార్యం. ఈ కార్యక్రమంలో ప్రతి యూనిట్ అధికారి, ఉద్యోగి స్వయంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను స్వీకరించాలి. స్థానిక వనరులను వినియోగిస్తూ, పర్యాటకులతో పాటు గ్రామీణ ప్రజలను కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయాలన్నదే సంస్థ లక్ష్యమని నూకసాని తెలిపారు.

## చల్లపల్లి ఎన్టీఆర్ హైస్కూల్లో 6,7 తరగతులకు 9న ప్రవేశ పరీక్ష

అమరావతి (చైతన్యరథం): కృష్ణాజిల్లా చల్లపల్లిలో పాగోలు గ్రామ పరిధిలో గల ఎన్టీఆర్ హై స్కూల్లో ఈ ఏడాది విద్యా సంవత్సరానికి (2025– 2026) గాను 6, 7 తరగతుల్లో ప్రవేశం కోసం స్థానిక విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ నారా భువనేశ్వరి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులకు 6, 7 తరగతుల్లో డే స్కాలర్స్‌గా ఉచిత విద్యను అందిస్తారని తెలిపారు, అర్హత గల విద్యార్థినీవిద్యార్థులు ఎన్టీఆర్ స్కూల్‌లో ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని కోరారు.

# ఆస్తి పంచి ఇచ్చినా.. చంపేందుకు యత్నిస్తున్నారు

**- కోడలిపై మామ ఫిర్యాదు**
**- పంచాయతీ రోడ్డు తవ్వి పొలంగా మార్చుకున్నారు**
**- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు**
**- అర్జీలు స్వీకరించిన మాజీ మంత్రి పీతల సూజాత, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి**



అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చారు. అర్జీదారుల నుండి మాజీ మంత్రి పీతల సుజాత, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

విశాఖపట్నం వెంకటాపురంలో నాడు గ్యాస్ లికేజ్ ప్రమాదం కారణంగా ఎల్జీ పాలిమర్స్ కంపెనీని 2020లో మూసేశారని.. దాంతో 350 మంది కాంట్రాక్ట్ సిబ్బంది రోడ్డున పడ్డారని.. కంపెనీని తిరిగి ప్రారంభించేలా చూడాలని లేని పక్షంలో కాంట్రాక్ట్ సిబ్బందికి పరిహారం ఇప్పించాలని ల్యాండ్ లూజర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున బాధితులు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.





పల్నాడు జిల్లా వినుకొండ మండలం గోకనకొండ గ్రామ పంచాయతీకి చెందిన అమృతపూడి చిన్న రూబెన్ విజ్ఞప్తి చేస్తూ.. తమ ఇంటి ముందు జంతువుల వ్యర్థాలను చెత్త చెదారాన్ని పోసి తమపై దాడి చేసి.. కులం పేరుతో దూషించిన వారిపై గతంలో పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు తమపై దాడి చేసిన వారికి అండగా ఉండటంతో పోలీసులు కేసు తీసుకోలేదని తెలిపారు. దయచేసి పోలీసులతో విచారణ జరిపించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుని, తమ ఇంటికి దారి సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు.

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం జంగలపల్లి గ్రామానికి చెందిన ఎన్. వాసుదేవయ్య విజ్ఞప్తి చేస్తూ.. తన కొడుక్కి ఇవ్వాల్సిన ఆస్తిని ఇచ్చినా తన కోడలు మనుషులను తీసుకొచ్చి తమపై కత్తులతో దాడి చేయిస్తోందని ఫిర్యాదు చేశారు. తమను చంపేందుకు యత్నిస్తున్నారని.. దయచేసి తమకు ప్రాణ రక్షణ కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనంతపురం జిల్లా అనంతసాగరం మండలం ముస్తాపురం గ్రామానికి చెందిన ముప్పాళ్ల శ్రీమన్నారాయణ విజ్ఞప్తి చేస్తూ.. కంటా యానాదయ్య అనే వ్యక్తి పంచాయతీ గ్రావెల్ రోడ్డును తవ్వి మట్టిని తమ బావిలో పోసి రోడ్డును పొలంగా మార్చుకున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి వెంటనే చర్యలు తీసుకొని గ్రామస్తులకు అనుకూలంగా రోడ్డును మార్చాలని విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన పిన్నెబోయిన అనిల్ కుమార్ విజ్ఞప్తి చేస్తూ.. తమ తల్లిదండ్రుల పేరుమీద ఉన్న భూమిని గత ప్రభుత్వంలో స్థానిక నాయకులు జోక్యంతో కక్ష సాధింపు చర్యల్లో భాగంగా రెవెన్యూ రికార్డుల నుండి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని అభ్యర్థించాడు.

తన తండ్రి పంచి ఇచ్చిన ఆస్తిని తనకు ఇవ్వకుండా.. అందులోకి తనను రాకుండా తన అన్న, వదినలు ఇబ్బంది పెడుతున్నారని ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడుకు చెందిన వెదుళ్ల నరసింహారావు ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా తనకు రావాల్సిన ఉమ్మడి ఆస్తిని దొంగ పత్రాలతో తనకు తెలియకుండా అమ్మేశారని.. వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్సీబీ సంబరాల్లో తీవ్ర విషాదం

**- తొక్కిసలాటలో 11 మంది మృతి**
**- 50 మందికి పైగా గాయాలు**
**- మృతుల కుటుంబాలకు కర్ణాటక ప్రభుత్వం రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా**
**- మరో రూ.2లక్షలు ప్రకటించిన ప్రధాని**



బెంగళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందారు. 50 మందికి పైగా గాయపడ్డారు. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్‌లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో అర్సీబీ జట్టుకు బుధవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఏది కనబడితే అది ఎక్కేశారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. తొక్కిసలాట ఘటనతో ఆర్సీబీ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. చిన్నస్వామి స్టేడియంవైపు వెళ్లే మెట్రో, ఇతర వాహనాలను నిలిపివేశారు.

ఈ దుర్ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్య తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు ఉచిత వైద్యసాయం అంజేస్తామన్నారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను సీఎం పరామర్శించారు. అనంతరం సిద్ధరామయ్య మాట్లాడుతూ, కేవలం 35,000 మంది పట్టే స్టేడియానికి 2 లక్షల మందికి పైగా జనం రావడంతోనే ఈ ఘటన జరిగిందని చెప్పారు. మృతుల్లో ఎక్కువ మంది యువకులే ఉన్నట్టు చెప్పారు. ఇది ఎవరూ ఊహించని విషాదమని, ప్రభుత్వం కానీ, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ కానీ ఇంత పెద్దఎత్తున జనం వస్తారని ఊహించలేదన్నారు. ఇది రాజకీయాలు చేసే సమయం కాదని, అలాగని ఘటనను సమర్థించడం లేదని, కుంభమేళాలో కూడా తొక్కిసలాట జరిగిందని చెప్పారు. గాయపడిన వారిలో చాలామందికి చిన్నచిన్న గాయాలే అయ్యాయని, వారు ఆసుపత్రిలో చేరలేదని చెప్పారు. క్షతగాత్రులంతా ప్రాణాపాయం నుంచి బయటపడినట్టు వైద్యులు చెప్పారని సీఎం తెలిపారు. తొక్కిసలాట ఘటనపై విచారణ జరపనున్నట్టు చెప్పారు.

**ప్రధాని దిగ్భ్రాంతి**

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరు దుర్ఘటన హృదయ విదారకమైనదని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల ప్రధాని సానుభూతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు.

# వైసీపీ వెన్నుపోటు దినం..అట్టర్ ఫ్లాప్

**- ప్రజల్లో కనిపించని కనీస స్పందన**
**- నిరసనలకు పిలుపు ఇచ్చి, బెంగళూరు చెక్కేసిన జగన్**

అమరావతి (చైతన్యరథం): వైసీపీ వెన్నుపోటు దినానికి ప్రజల నుంచి వ్యతిరేక పోటు వ్యక్తమయింది. వెన్నుపోటు దినం అత్యంత అట్టర్ ఫ్లాప్ కార్యక్రమంగా మిగిలిపోయింది. వైసీపీ ఇచ్చిన పిలుపునకు ప్రజల్లో ఏ మాత్రం స్పందన కనపడలేదు. స్వయంగా పార్టీ అధినేత జగన్ ఇచ్చిన పిలుపును సైతం వైసీపీ నేతలు పెద్దగా పట్టించుకోలేదు. కార్యక్రమానికి పిలుపు ఇచ్చిన జగన్ రెడ్డి.. ఒకరోజు ముందే బెంగళూరు వెళ్లిపోయాడు. దీంతో నాయకులు కూడా మనకెందుకులే అనుకుని ముందుకు రాలేదు. రాయలసీమలో అక్కడక్కడా కొందరు మొక్కుబడిగా రోడ్లపైకి వచ్చారు. కోస్తాలో నిరసన కార్యక్రమాలు పెద్దగా కనిపించలేదు. ప్రకాశం జిల్లాలో కేవలం దర్శిలో మాత్రమే జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి ఆధ్వర్యంలో మమ అనిపించారు. పార్టీ కోసం పోరాడుతున్న తనను జిల్లాలోని ఒక వర్గం నాయకులు దూరం పెడుతున్నారని యర్రగొండపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్ కినుక వహించి హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నుంచి కనీసం సమాచారం అందడం లేదని ఆయన అసంతృప్తితో ఉన్నారు. కృష్ణా జిల్లా గన్నవరంలో మాజీ ఎమ్మెల్యే వంశీ అనుచరులు..దుట్టా అల్లుడు శివభరత్ వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. నిలువరించేందుకు మాజీ మంత్రి పేర్ని నాని ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఉత్తరాంధ్రలో వెన్నుపోటు దినం ఊసే లేదు. చీపురుపల్లిలో జరిగిన కార్యక్రమంలో బొత్స సత్యనారాయణ సొమ్మసిల్లి పడిపోయారు. ప్రజలు ఇచ్చిన తీర్పుకు వెన్నుపోటు అని పేరు పెట్టడం సమంజసం కాదని సీనియర్ నేతల అంతర్మథనమే కార్యక్రమ వైఫల్యానికి కారణంగా తెలుస్తోంది.

**రెచ్చిపోయిన అంబటి**

గుంటూరులో అంబటి రాంబాబు మరోసారి రెచ్చిపోయి పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. 'నీ అంతు చూస్తాను' అంటూ పరుషపదజాలంతో విరుచుకుపడ్డారు. అయితే పోలీసు అధికారి అదేస్థాయిలో కౌంటర్ ఇచ్చారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజక వర్గంలో మాజీ ఉప ముఖ్యమంత్రి కె నారాయణ స్వామి, ఇంచార్జి కృపాలక్ష్మి అధ్యవర్యంలో వెన్నుపోటు కార్యక్రమం జరిగింది. అయితే వైసీపీ కార్యకర్తలు వైఎస్సార్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడం విశేషం. మతి ఉండే నినాదాలు చేస్తున్నారా అంటూ నారాయణ స్వామి వారిపై ఫైర్ అయ్యారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ దినం జూన్ 4

- **అరాచక పాలనకు వ్యతిరేకంగా గళమెత్తిన ప్రజల తీర్పు వెల్లడైన రోజు**
- **దానిని వెన్నుపోటు దినంగా ప్రకటించటం ప్రజలను అవమానించడమే**
- **జగన్‌రెడ్డిపై మంత్రి సత్యకుమార్ మండిపాటు**




అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల జగన్ ప్రభుత్వ హయాంలోని అరాచకం, అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు మూకుమ్మడిగా తీర్పునిచ్చిన రోజు జూన్ 4 అని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 2024, జూన్ 4 గురించి చెప్పాలంటే.. అది ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం బిగించిన ప్రజల మనోభావం వెల్లడైన రోజుగా ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. జగన్ రెడ్డి వికృత మానసికతకు వ్యతిరేకంగా ప్రజలు ఏకగ్రీవంగా గళమెత్తిన రోజు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా 1977లో దేశ ప్రజలు తిరగబడి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకున్న రీతిలో రాష్ట్ర ప్రజల ప్రజాస్వామ్య ప్రియత్వం ఆవిష్కారమైన మరో శుభదినం. రాజ్యాంగ ప్రసాదితమైన ప్రజల ప్రాథమిక హక్కులైన స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు రాష్ట్ర ప్రజలు పట్టం కట్టిన పవిత్ర దినం. అలాంటి పవిత్ర దినాన్ని 'వెన్నుపోటు' రోజుగా ప్రకటించిన జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను తీవ్రంగా అవమానించి తన మానసిక వికారాన్ని మరోసారి వెల్లడించుకున్నారు. గతేడాది ఇదే రోజున ప్రజలిచ్చిన తీర్పునకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర సంక్షేమాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తుంటే జగన్ రెడ్డి మాత్రం తన వినాశకర అంత:స్వరూపాన్ని మార్చుకునేది లేదని నిస్సిగ్గుగా ప్రకటించుకున్నారు. విచక్షణ లేకుండా... తెనాలిలో రౌడీషీటర్లకు తన మద్దతును ప్రకటించి తన వక్రబుద్ధి మారదని స్పష్టం చేసుకున్నారు. ప్రజలు ఈ వైఖరిని గమనించాలి. తగు జాగ్రత్తలో ఉండాలి. రాష్ట్రంలో మరోసారి అంధకారానికి ఏమాత్రం తావివ్వకూడదు. గతేడాది చారిత్రాత్మక తీర్పునిచ్చిన రాష్ట్ర ప్రజలకు నా అభినందనలు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజల ఆకాంక్షల సాకారానికి సారథ్యం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# పీడ విరగడై ఏడాది!

**- చరిత్రలో నిలిచిపోయిన ప్రజాతీర్పు**
**- తుడిచి పెట్టుకుపోయిన అధికార వైసీపీ**
**- ప్రజాస్వామ్యం పవర్ వెల్లడైన రోజు..జూన్ 4**

అమరావతి (చైతన్యరథం): యువత దగ్గర నుంచి మహిళల వరకు..రైతుల దగ్గర నుంచి కుల వృత్తిదారుల వరకు..ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల దగ్గర నుంచి 5 కోట్ల ప్రజల వరకూ.. విధ్వంసకారుడు వద్దు, విజనరీ లీడర్ నేతృత్వంలో కూటమి పరిపాలన కావాలంటూ, జగన్ అనే వెన్నుపోటు దారుడిపై జనం తిరుగుబాటు ఫలితం వెల్లడయిన రోజే.. ఈ ప్రజా తీర్పు దినం. అదే ఎన్నికల ఫలితాలు వెల్లడయిన 2024, జూన్ 4. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు ఇచ్చిన సంచలనాత్మక ప్రజాస్వామ్య తీర్పుకి సంవత్సరం నిండింది. కూటమి పార్టీలకు మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు 164 అసెంబ్లీ స్థానాలతో అఖండ విజయం అందించి, అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలతో ఘోరమైన పాలన సాగించిన వైసీపీకి 11 సీట్లతో కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసిన చారిత్రాత్మక రోజు. ఈ తీర్పు అన్ని వర్గాల రాష్ట్ర ప్రజానీకం విజ్ఞతతో, వివేకంతో, చక్కటి పరిపక్వతతో ఇచ్చిన తీర్పు. అభివృద్ధి, సంక్షేమం తన జీవితాశయంగా నిరంతరం శ్రమిస్తున్న నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి ప్రజలు జేజేలు పలికిన రోజు. రాష్ట్ర అభివృద్ధి తన లక్ష్యంగా కూటమి పార్టీలతో జత కలిసిన జనసేనాని పవన్ కళ్యాణ్‌ని ఉపముఖ్యమంత్రిగా ప్రజలు కోరుకున్న రోజు. పోటీ చేసిన 21 స్థానాల్లోనూ జనసేన అద్భుత విజయం సాధించిన రోజు. పదవులు కాదు పార్టీ, ప్రజలే ముఖ్యమని నమ్మి.. పార్టీ బలోపేతం, రాష్ట్ర ప్రజలు, హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా నిబద్ధతతో, క్రమశిక్షణతో నిరంతరం శ్రమించిన హిందూపురం శాసనసభ్యులుగా హాట్రిక్ ఘన విజయం సాధించి పద్మభూషణ్ బాలయ్య చరిత్ర సృష్టించిన రోజు. దేశాభివృద్ధితో పాటు, రాష్ట్ర అభివృద్ధి, తెలుగు ప్రజలు అన్నింటా బాగుండాలి.. అగ్రగామిగా నిలవాలని దృఢ సంకల్పంతో కూటమి పార్టీలకు అండగా నిలిచి రాష్ట్రంలో 8 అసెంబ్లీ స్థానాలలో బీజేపీ అద్భుత విజయం సాధించిన రోజు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర భవిష్యత్‌కు భరోసాగా రాష్ట్ర ఐటీ ,విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్‌ని అత్యధిక మెజారిటీతో అందలమెక్కించిన రోజు.

భారత ప్రజాస్వామ్య శక్తి ఎలాంటిదో ప్రతి ఐదేళ్లకు ఓ సారి నిరూపితమవుతూనే ఉంటుంది. ఎన్నికలు జరిగిన ప్రతిసారి ప్రజలు గెలుస్తూనే ఉంటారు. రాజకీయ పార్టీల గెలుపోటముల్ని నిర్దేశించేది ప్రజలే. ఎవరు గెలిచినా.. ఎవరు ఓడినా ప్రజలే శాసిస్తారు. అందుకే మా గెలుపు ప్రజల విజయం అని పార్టీలు అంటాయి. మా ఓటమి కూడా ప్రజలిచ్చిన తీర్పే.. వినమ్రంగా స్వీకరిస్తాం అని ఓడిపోయిన పార్టీలు అంటాయి. కానీ కొన్ని తీర్పులు చరిత్రలో నిలిచిపోతాయి. అలాంటి తీర్పు ఏడాది కిందట 2024 జూన్ 4న వచ్చింది.

**తుడిచిపెట్టుకుపోయిన అధికార పార్టీ**

2024, జూన్ 3వ తేదీ వరకూ రెచ్చిపోయారు. ప్రజలంతా బానిసలు. అకౌంట్లలో డబ్బులు వేశాం.. మాకు తప్ప ఎవరికి ఓటేస్తారని రెచ్చిపోయారు. దాడులు చేశారు. దౌర్జన్యాలు చేశారు. తప్పుడు సర్వేలతో హోరెత్తించారు. చివరికి మస్తాన్ అనే హాఫ్ నాలెడ్జ్ సర్వేయర్‌కు డబ్బులిచ్చి తప్పుడు సర్వేలు ప్రకటించారు. పార్టీ క్యాడర్‌ను బెట్టింగ్‌ల వైపు మళ్లించి వాళ్లను నిండా ముంచారు. ఎంతగా అంటే.. కనీసం ప్రతిపక్ష నేత హోదా కూడా రానంతగా పరాజయం పాలయ్యారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారు. జిల్లాలకు జిల్లాలు తుడిచిపెట్టుకుపోయాయి. కూటమి పార్టీ మెజార్టీలు ఎక్కడా ఒక్కో నియోజకవర్గంలో యాభై వేలకు తగ్గనంతగా ఫలితాలు వచ్చాయి. ప్రజాగ్రహంతో అధికార పార్టీని తగలబెట్టేశారని కౌంటింగ్ ప్రారంభించిన గంటసేపటికే తేలిపోయింది.

**ప్రజల్ని తక్కువ అంచనా వేసేవారికి ఇదే శిక్ష**

ప్రజాస్వామ్యంలో మేమే తోపులం అని ఎవరైనా అనుకుంటే అంత కంటే అతిశయోక్తి ఉండదు. ఇతర ఆటల్లో గ్రౌండ్‌లో ప్రతిభ చూపిస్తే పతకాలు గెలవొచ్చు, ప్రజాస్వామ్యంలో మాత్రం పార్టీ గెలుపోటములను ప్రజలే నిర్ణయిస్తారు. అందుకే ఎప్పుడూ విజేతలు ప్రజలే. దాన్ని పట్టించుకోకుండా.. ప్రజాస్వామ్యాన్ని తక్కువ అంచనా వేస్తే.. పాతాళానికి పడిపోతారు. ప్రజల్ని బేస్ చేసుకుని రాజకీయాలు చేసే వారికి ప్రాధాన్యం ఉంటుంది. కూటమి పార్టీలు అదే చేశాయి. కూటమికి పథకాల కోసం ప్రజలు ఓట్లు వేయలేదు. ఆ అరాచక పాలన నుంచి కాపాడమని వేశారు. ఆ విషయం అందరికీ తెలుసు. తెలియనట్లుగా నటించే వారికీ తెలుసు.

**రాజకీయ పార్టీలకు గుణపాఠం**

ఏపీ ప్రజలు ఇచ్చిన తీర్పు రాజకీయ పార్టీలన్నింటికీ ఓ గుణపాఠం. అధికారం వచ్చింది కదా అని రెచ్చిపోకూడదు. దాడులు, దౌర్జన్యాలు, బూతులు అనేవి ఉండకూడదు. ప్రజల్ని గౌరవించాలి. నమ్మి అధికారం ఇచ్చిన ప్రజల్ని వంచించకూడదు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో మరోసారి కేంద్రంలో ఏపీ కింగ్ మేకర్ అయింది. ఇప్పుడు ఏపీ ప్రయోజనాలు నెరవేరుతున్నాయి. అదే జగన్‌రెడ్డి ఐదు సంవత్సరాల పాటు తన అక్రమాస్తులు, కేసులు.. తన దోపిడీ నేతల రక్షణకే ప్రజలిచ్చిన పవర్‌ను వాడుకున్నారు. మొత్తంగా ప్రజాస్వామ్యంలో ప్రజల్ని తక్కువ అంచనా వేస్తే ఏం జరుగుతుందో.. వారు ఇచ్చే ట్రీట్‌మెంట్ ఎలా ఉంటుందో మరోసారి చూపించి ఏడాదయింది.

## ప్రజాద్రోహి... నయవంచకుడు జగన్‌రెడ్డి : గంటా శ్రీనివాసరావు



- మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధమా?
- వైసీపీకి మాజీ మంత్రి గంటా సవాల్
- అభివృద్ధి చేస్తున్నందుకా వెన్నుపోటు దినం

విశాఖపట్నం(చైతన్యరథం): మేనిఫెస్టో హామీల అమలుపై జర్నలిస్టుల సమక్షంలో చర్చకు సిద్ధమని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వైసీపీకి సవాల్ విసిరారు. ఎంవీపీ కాలనీలోని తన నివాసంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచించిన జగన్‌రెడ్డి.. ఎన్నికల హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని తప్పుపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 2019 మేనిఫెస్టోలో చెప్పిన మద్య నిషేధం, ప్రతి ఏటా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ వంటి అనేక హామీలు అమలు చేయకుండా ఐదేళ్లు గడిపి..11 సీట్లకు పరిమితం చేసినా తీరు మార్చుకోకుండా దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆయన బుద్ధి మార్చుకుని జనం మధ్యలోకి వచ్చేలా చేయాలని దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. తల్లి, చెల్లిపై వ్యవహరిస్తున్న తీరుతోనే జగన్ జపించే నైతిక విలువల విలువెంతో ప్రజలకు తెలిసిందన్నారు. చంద్రబాబు సీఎంగా ఉండడం ఆంధ్రుల అదృష్టమని ఢిల్లీలో రాజశేఖ ర్‌రెడ్డి షాపింగ్‌కు వెళ్లినప్పుడు చెప్పారు.. దేశంలో చంద్రబాబుకున్న గౌరవ, ప్రతిష్టలకు ఇదో ఉదాహ రణగా వివరించారు. అధికారంలో ఉండగా స్టీల్ ప్లాంట్ సమస్యపై పిల్లి మొగ్గలు వేసి.. ప్రైవేటీకరణ ప్రతిపాదనకు పరోక్షంగా సహకరించారని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఊపందుకుంది.. అమరావ తిని ప్రపం చ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నందుకా? ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని పట్టాలెక్కించినందుకా? రైల్వే జోన్ సాధించి పనులు ప్రారంభించినందుకా? మెట్రో రైల్‌కు రూ.17,232 కోట్లతో డీపీఆర్ తయారు చేసి ముందుకు వెళుతున్నందుకా? విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.14,400 కోట్ల ప్యాకేజీ తీసుకువచ్చినందుకా? దేనికి వెన్ను పోటు దినానికి పిలుపిచ్చారని ప్రశ్నించారు. అసలు వెన్నుపోటుదారుడు..ప్రజాద్రోహి జగన్‌రెడ్డి అని అభివర్ణించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి గంగా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



పాలకొండ (చైతన్యరథం): రైతుల అభివృద్ధే ప్రభుత్వం ధ్యేయమని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. వీరఘట్టంలో రైతులకు వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విడతల వారీగా మిగిలిన రైతులకు కూడ పరికరాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు ఖాతాల్లో జమచేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుచేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఏడీఏ రత్నకుమారి, ఏవో జె.సౌజన్య, టీడీపీ మండలాధ్యక్షుడు ఉదయాన ఉదయ్‌భాస్కర్, ఏఎంసీమాజీచైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమా, శ్రీనివాసరావు, టీడీపీ పట్టణాధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్లా హరి పాల్గొన్నారు.

## దొంగల పార్టీ వైసీపీ... జూన్ 4న ఆ పార్టీ నుంచి విముక్తి కలిగిన రోజు

- రూ.43 వేల కోట్లు దోచిన వ్యక్తి ప్రపంచంలోనే లేడు
- కానిస్టేబుల్‌ను చంపబోయిన రౌడీషీటర్లకు పరామర్శలా..
- నాడు దళిత బిడ్డలను బలి తీసుకుని పరామర్శించలేదేం
- వచ్చే ఎన్నికల్లో మరోసారి మీకు ప్రజలే పోటు పొడిచేస్తారు
- నాపై 18 తప్పుడు కేసులు పెట్టారు..కోర్టు ముందు నిలుచున్నా
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




నెల్లూరు(చైతన్యరథం): ఏపీ ప్రజలకు స్వాతంత్ర్యం లభించిన రోజు జూన్ 4.. వైసీపీ దురాగతాల నుంచి విముక్తి లభించిన రోజని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. 2019-24 మధ్య వైసీపీ చేసిన అరాచకాల కారణంగా నాపై బనాయించిన ఓ తప్పుడు కేసుకు సంబంధించి ఈరోజు కోర్టుకు హాజరయ్యాను. జగన్‌రెడ్డి పాలనలో నాపై 18 అక్రమ కేసులు బనాయించారు. వైఎస్, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి సీఎంలుగా ఉన్నప్పుడు కూడా నాపై కేసులు పెట్టలేదు. ఆనం కుటుంబం ప్రత్యర్థులుగా ఉన్నప్పుడూ నాపై కేసులు లేవు. ఈరోజు ఒక కేసులో చేతులు కట్టుకుని కోర్టులో నిలుచున్నాను. న్యాయస్థానాలపై నాకు పూర్తి నమ్మకముంది..పైన భగవంతుడున్నాడు. జగన్‌రెడ్డి పార్టీ ఈ రోజు వెన్నుపోటు దినం నిర్వహించడం హాస్యాస్పదం. వెన్నుపోటు అనే పేరు ఎత్తే అర్హతే జగన్‌రెడ్డి, ఆయన పార్టీకి లేదు. తండ్రి కాంగ్రెస్‌లో సీఎంగా ఉన్నప్పుడు రూ.43 వేల కోట్ల అవినీతికి పాల్పడిన ముద్దాయి జగన్‌రెడ్డి. ఒక సీఎం కుమారుడిగా రూ.43 వేల కోట్ల కుంభకోణంతో సీబీఐ చేతిలో బుక్ అయిన వారు దేశ చరిత్రలో మరొకరు లేరు. అలా దోపిడీ చేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పెట్టాడు. ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారం లోకి వచ్చి ఏపీ ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు. కల్తీ మద్యం పోసి వేలాది మంది ప్రాణాలు బలితీసుకున్నాడు.. లక్షల మంది అనారోగ్యం పాలై మంచం పట్టిన దుస్థితికి తెచ్చాడు. సిట్ విచారణలో ఇప్పటివరకు లిక్కర్ స్కామ్ రూ.3200 కోట్లు అని తేల్చారు. దేశాన్ని కుదిపేసి కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసిన బోఫోర్స్ స్కామ్ విలువ రూ.60 కోట్లు, 2జీ స్కామ్ విలువ వందల కోట్లు. జగన్ కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు రూ.43 వేల కోట్లు, ఇప్పుడు వైసీపీ పార్టీలోనూ వేల కోట్లు దోచాడు. లిక్కర్ స్కామ్‌లో అనధికారికంగా జరిగిన సేల్స్ వివరాలు తీస్తే ఎన్ని వేల కోట్ల కుంభకోణం బయటపడుతుందో తెలియ దు. ప్రజలు నమ్మి ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. చివరకు గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లను పరామర్శించి ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నాడో ప్రజలు ఆలోచిం చాలని కోరారు. కానిస్టేబుల్‌ను చంపేందుకు ప్రయత్నించిన రౌడీషీటర్లను పోలీసులు కొడితే తెగ గింజుకుంటున్నాడు. సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణంరాజును పోలీసులతో 121 దెబ్బలు కొట్టించి వీడియో కాల్‌లో చూసి ఆనందించిన సైకో జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తి వెన్నుపోటు దినోత్సవం అనడం చూసి ప్రజలే నవ్వుకుంటున్నారు. వైసీపీ పేరు మార్చేసి దొంగల పార్టీ అని పెట్టుకోవాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో గంజాయి బ్యాచ్‌కు, రౌడీషీ టర్లకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని వైసీపీలో చర్చ జరుగుతోందంట.. కరోనా సమ యంలో మాస్క్ అడిగిన పాపానికి వైద్యుడు సుధాకర్‌ను కొట్టిచంపిన రోజు జగన్‌రెడ్డి ఎక్కడున్నాడు? దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అప్పటి వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చంపి కారులో డోర్ డెలివరీ చేస్తే నాడు ఏం చర్యలు తీసు కున్నారు. నెల్లూరులో దళిత సోదరుడు ఉదయగిరి నారాయణను లాకప్ డెత్ చేసి 40 మంది పోలీసులు వెళ్లి బలవం తంగా తగలబెట్టించిన రోజు జగన్‌రెడ్డి ఏం చేస్తున్నాడు? అని ప్రశ్నించారు. కావలిలో వైసీపీ నేతల దుర్మార్గాలతో బతకలేక చచ్చిపోతున్నానని దళితుడు కరుణాకర్ ఆత్మహత్య చేసుకుంటే బాధిత కుటుంబాన్ని నాడు ఎందుకు పరామర్శించలేదు? వైసీపీ అరాచకాలతో ప్రాణాలు పోగొట్టుకున్న వారి కుటుంబ సభ్యులను కనీసం పలకరించకుండా ఈ రోజు రౌడీషీటర్లను, గంజాయి బ్యాచ్‌ల పరామర్శకు వెళ్లడం జగన్‌రెడ్డి ఉద్దేశం ఏమిటో తెలుస్తుందన్నారు. అలాంటి సైకో నేడు వెన్నుపోటు దినం చేస్తుండటం విడ్డూరంగా ఉంది. వైసీపీ పాలనలో చచ్చిపోయిన ప్రజాస్వామ్యాన్ని, సర్వనాశమైన రాష్ట్రాన్ని నరేంద్ర మోదీ సహకారంతో చంద్రబాబు గాడిలో పెడుతున్నారు. జగన్‌రెడ్డి, ఆయన పార్టీ కానీ మరోసారి వెన్నుపోటు అంటే వాళ్లకు ప్రజలే పోటు పొడిచేస్తారు అని హితవు పలికారు.

## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి

- రౌడీలకు పరామర్శ నేర స్వభావానికి నిదర్శనం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజం



విశాఖపట్నం(చైతన్యరథం): తన అధికారం కోసం సొంత బాబాయ్‌ని హత్య చేయించిన జగన్‌రెడ్డి.. కరుడుగట్టిన రౌడీలను తెనాలిలో పరామర్శించి తన నేర స్వభావాన్ని తన మరోసారి ప్రజల దృష్టికి తీసుకొచ్చాడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. విధ్వం సం నుంచి వికాసం వైపు రాష్ట్రం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సందర్భంగా పల్లా మాట్లాడుతూ విధ్వంసం, హత్యా రాజకీయాలు, నయవంచనకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని అభివర్ణించారు. ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టినా తన వికృత చర్యలపై ఆత్మ విమర్శ చేసుకోలేదని మండిపడ్డారు. కూటమిపాలన ప్రజలు ప్రశాంతమైన జీవితాన్ని సాగిస్తు న్నారని, ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రధానమంత్రి మోదీ సహకారంతో చంద్రబాబు నాయకత్వంలో నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు నడిపిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో జగన్‌రెడ్డి సింగిల్ డిజిట్‌కే పరిమితం కాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయ్‌కుమార్, రాష్ట్ర టీడీపీ నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు. 66వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గోమాడ వాసు. 73వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సింగూరు అనంత్, గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తమరి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి పోతున వెంకటరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిని విజయకుమార్, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, జిల్లా పార్టీ కార్యదర్శులు కల్లేపల్లి శ్రీనివాస్‌వర్మ, గంటా అబ్బాయి, రాజన్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

## సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ




కురుపాం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సబ్సిడీపై పశువుల దాణాను బుధవారం నాడు ఇటిక గ్రామంలో నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పాడి రైతులకు దాణాను పంపిణి చేశారు. రూ. 1110/- విలువ చేసే 50 కిలోల ఈ దాణా బస్తా పాడి రైతులకు కూటమి ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై రూ.555/- అందించడం జరిగిందని, పాడి రైతుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని జగదీశ్వరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొంగు సురేష్, డొంకాడ రామకృష్ణ, నందివాడ కృష్ణబాబు, మూడడ్ల సత్యంనాయుడు, పల్లా రాంబాబు, గురానా శ్రీరామూర్తి నాయుడు, జోగి భుజంగారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

- రాయితీపై డ్రోన్ యంత్రాలను పంపిణీ చేసిన బగ్గు రమణమూర్తి



పోలాకి (చైతన్యరథం): రైతులను అన్ని విధాల ఆదుకునే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో సబ్సిడీపై రైతులకు అందిస్తున్న డ్రోన్ యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9 లక్షల 80 వేల రూపాయల విలువైన డ్రోన్ యంత్రం కేవలం అతితక్కువ ధరకే రైతులకు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. 7 లక్షల 84 వేల రూపాయలు రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు గ్రూపులుగా ఏర్పడి సంఘాన్ని ఏర్పాటు చేసుకోగలిగితే ఈ అవకాశం వారికి లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల బారి నుండి రాష్ట్రాన్ని కాపాడాలి

**● కొత్తపేట మండలంలో టీడీపీ నేత గనిశెట్టి వీరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**




అనకాపల్లి (చైతన్యరథం): వైసీపీ నేతలు బారి నుండి రాష్ట్రాన్ని కాపాడాలని కోరుతూ వానపల్లి పల్లాలమ్మ అమ్మ వారి ఆలయంలో టీడీపీ నేతలు పూజలు కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వానపల్లి పళ్ళమాంబికా అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. వైసీపీ నేతలు రాష్ట్ర ప్రగతిని దెబ్బతీస్తున్నారు. వెన్నుపోటు, పన్నుపోటు, రక్తపోటు అంటూ వైసీపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టి, ప్రగతి పథంలో ముందుకు వెళుతున్న వైనాన్ని చూసి ఓర్వలేక వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి అసాంఘిక శక్తులకు మద్దతిస్తూ మరోసారి తన విధ్వంసకర మనస్తత్వాన్ని చాటుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైన సందర్భంగా వైసీపీ నేతలు వెన్నుపోటు దినమంటూ రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్ స్తంభింపచేయడం, వాహనదారులను ఇబ్బందులు గురి చేయడం దిన చర్యగా పెట్టుకున్నారు. వైసీపీ నేతలు కుయుక్తులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దశాబ్దాలు గడిచినా ప్రజల గుండెల్లో దేవినేని రమణ

**●తన నిరుపమాన సేవలతో రమణ ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం ఏర్పరుచుకున్నారు : దేవినేని ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): స్వర్గీయ దేవినేని వెంకట రమణ 26వ వర్ధంతిని పురస్కరించుకుని గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన చిత్రపటానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 26 సంవత్సరాలు గడిచినా ఆయన పట్ల ప్రజల ఆదరణలో ప్రేమ ఆప్యాయతలలో ఎటువంటి మార్పు లేదని ఆయన స్ఫూర్తిగా నాయకులు, కార్యకర్తలు కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. శ్రమదానంతో వేములపల్లి గ్రామంలో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో ప్రారంభించి ముందుకు తీసుకువెళ్లారనీ, వెలదికొత్తపాలెంలో జన్మభూమి కార్యక్రమం ద్వారా చంద్రబాబునాయుడుని నందిగామ ప్రాంతానికి తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను ఎన్నో చేపట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాగార్జునసాగర్ కాలువల్లో చివరి ప్రాంతాలకు నీళ్లు తీసుకువెళ్లాలని కలెక్టర్ అధికారులను ఆ ప్రాంతాలకు తీసుకువచ్చి పనులు చేసి కాలువల్లో పూడికతీతలు తీసి ఆదర్శప్రాయమయ్యారన్నారు. రమణ జ్ఞాపకాలను, ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని, నియోజకవర్గంలోనూ జిల్లాలోనూ రమణ చేసిన సేవలు అపూర్వమైనవని అన్నారు. రాజకీయ వినీలాకాశంలో ఒక తారాజువ్వలా వెలుగొందిన రమణ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి పాలన మొదలై ఏడాదైన సందర్భంగా విజయవాడ తూర్పు నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందేలా చేస్తున్నాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**●వైసీపీ పాలనలో ఆసుపత్రిని భ్రష్టుపట్టించారు**

**●కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్నో సదుపాయాలు కల్పించాం**

**●ఏడాదిలో రూ.75 లక్షల సీఎస్ఆర్ నిధులు తెచ్చాం**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): వైసీపీ పాలనలో భ్రష్టుపట్టించడంతో వెంటిలేటర్‌పై ఉన్న రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని మెరుగైన వైద్య సేవలు అందించేదిశగా తీర్చిదిద్దుతున్నామని రాజమండ్రిసిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. ఏపీ పేపరుమిల్లు సీఎస్ఆర్ నిధులు రూ.62 లక్షలతో ప్రభుత్వ ఆసుపత్రికి సమకూర్చిన అత్యాధునిక న్యూరాలజీ నికోలెట్, అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, న్యూరో సర్జికల్ పరికరాలను ఏపీ పేపర్ మిల్లు ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ ముఖేష్ జైన్‌తో కలిసి బుధవారం ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ కు అందించారు. అనంతరం ఈఈజి మిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఆసుపత్రిని ప్రక్షాళన చేసేందుకు అసెంబ్లీలో మాట్లాడి నోడల్ అధికారిని నియమించామని, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా నెలలో రెండు సార్లు ఆసుపత్రిని సందర్శిస్తున్నామని ఈ విధంగా ఈ ఏడాదిలో సుమారు 23 సార్లు తాను, కూటమి నాయకులు ఆసుపత్రిని తనిఖీ చేశామని చెప్పారు. వైసీపీ పాలనలో మార్చురీ వద్ద శవాలను పీక్కుతినే రాబందుల మాదిరి మృతుల బంధువుల నుంచి డబ్బు వసూలు చేసేవారని ఆయన విమర్శించారు. తాను, కూటమి నాయకులు నిఘా పెట్టి మార్చురీ వద్ద డబ్బులు వసూలు చేస్తున్నవారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని విధులనుంచి తొలగించామని ఆయన గుర్తు చేశారు. ఈ ఆసుపత్రిలో రోజు 1500 మంది ఓపీ సేవలు పొందుతున్నారని, ఆసుపత్రికి వచ్చే రోగులు మంచి వైద్యం అందుతుందని సంతృప్తి వ్యక్తం చేసేలా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. వైసీపీ నాయకులు ఐదేళ్ళలో ఈ ఆసుపత్రికి రూ. 2.80కోట్ల సీఎస్ఆర్ నిధులు మాత్రమే తీసుకు వస్తే తాను ఈ ఏడాదిలోనే రూ.70 లక్షలు సాధించగలిగానని, అలాగే రాజమండ్రి సిటీ నియోజకవర్గానికి రూ.3.85 కోట్ల సీఎస్ఆర్ నిధులు తేగలిగానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఒక్క పేపరుమిల్లు కాకుండా ఓఎన్జీసీ కె.జి, పీజీ ప్రాజెక్టు, తదితర సంస్థల నుంచి సీఎస్ఆర్ ఫండ్స్ తీసుకువచ్చినట్లు ఆయన వివరించారు. పేపరు మిల్లు నుంచి రూ.కోటి 32 లక్షలతో కోటిలింగాలపేట వర్షం ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టామని, ఓఎన్జీసీ నుంచి రూ.45 లక్షల నిధులతో 45వ వార్డు హాలో కమ్యూనిటీ హాలు రెన్నోవేట్ చేస్తున్నామని, ప్రభుత్వం ఒకటి నిర్వహిస్తున్నా మరోకటి కావాలని వంద మంది మహిళలకు ఉపయోగపడే కుట్టు శిక్షణ కేంద్రానికి రూ.15 లక్షల సీఎస్ఆర్ నిధులు తేగలిగానని, రూ.50 లక్షలతో బీసీ సంక్షేమ వసతి గృహాల్లో మరుగుదొడ్లు మరమ్మతులు చేయించి వారికి అందుబాటులోకి తెచ్చామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నాయకులు మజ్జి రాంబాబు, రెడ్డి మానేశ్వరరావు, కేబుల్ మురళి, మరుకుర్తి రవి యాదవ్, జక్కంపూడి అర్జున్, మొకమాటి సత్యనారాయణ, దాస్యం ప్రసాద్, సలాది ఆనంద్, అగురు ధన్ రాజ్, కొత్తపల్లి కిషోర్, రుంకాని విజయ్, ఉమామహేశ్వరి, దొంగ నాగమణి, మోతా నాగలక్ష్మి, కంపెనీ సెక్రటరీ బిజయ్ కుమార్ సాంకు, దాసరి తాతారావు, అజ్జరపు రమేష్, బూరా రమణ, జయ రామ్, శివా రెడ్డి, ఆదారి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## విధ్వంసకారుడికి చరమగీతం పాడిన రోజు

**●అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్వలేకే జగన్ విషప్రచారం**

**●ఆయన నేరస్తులు, హంతకుల పక్షమే..ప్రజాపక్షం కాదు**

**●మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు ఎం.ఎస్.రాజు**



మడకశిర(చైతన్యరథం): వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి వెన్నుపోటు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, విధ్వంసకారుడికి విముక్తి పలికి.. విజనరీకి ప్రజలు స్వాగతం పలికిన రోజు జూన్ 4 అని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా అనంతపురంలోని తన నివాసంలో విలేక రుల సమావేశం నిర్వహించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరి గింది..విధ్వంసం నుండి వికాసం వైపు చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు నడపడాన్ని జీర్ణించుకోలేక జగన్‌రెడ్డి, వైసీపీ పార్టీ విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచిన జగన్‌రెడ్డి వెన్నుపోటు దినోత్సవంగా పిలుపునివ్వడం రాక్షస, సైకో, నేరపూరిత మనస్తత్వానికి నిదర్శనమన్నారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచిన జగన్‌రె డ్డి..నేడు రౌడీషీటర్లు, హంతకులకు పరామర్శించడం ఆయన నేర మనస్తత్వానికి నిదర్శ నమన్నారు. ఆయన పాలనలో దళితులపై దమనకాండ జరిగితే వారి కుటుంబాల్లో కనీసం ఒక్కరిని కూడా జగన్ వెళ్లి ఎందుకు పరామర్శిం చలేదు? అని ప్రశ్నించారు. జగన్ ఐదేళ్లలో సుమారు రూ.11 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయాడు. చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నారని తెలిపారు. చీకటి జీఓ 1 తెచ్చి ప్రజాస్వామ్యంపై దాడికి పాల్పడిన జగన్‌కు నేడు రాష్ట్రం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ప్రజాద్రోహం చేసిన జగన్‌రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవా లని హెచ్చరించారు.

## గతంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం అంటే వెనుకబడిన ప్రాంతమే

**●ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమంలో అగ్రస్థానం**

**●వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): ఏడాది కాలంలోనే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త పునాదులు వేశామని, ఇది ప్రజల ఆశీర్వాదంతోనే సాధ్యమైందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని రత్నపురి కాలనీ, మల్లికార్జునపేట, శారదా కాలనీ ప్రాంతాలలో ఎమ్మెల్యే నసిర్ పర్యటించారు. ఉదయాన్నే స్థానిక ప్రజలతో మాట్లాడి ఆయా ప్రాంతాలలో ప్రభుత్వపరంగా అందుతున్న సేవలపై ఆరా తీశారు. రేషన్ కార్డులు, మంచినీటి సరఫరా, పెన్షన్లు, రోడ్లు, శానిటేషన్ వంటి సేవలపై లబ్ధిదారులతో మాట్లాడారు. ఎవరికి ఎలాంటి సర్వీసు అందకపోయినా తనను నేరుగా సంప్రదించవచ్చని ప్రజలకు సూచించారు. అనంతరం శానిటేషన్‌కు సంబంధించి మురుగునీటి వ్యవస్థ ఇంకా మెరుగుపడాలని అధికారులకు సూచించారు. ఎక్కడ వీధులలోగానీ, ఇంటి పరిసరాలలోగానీ చెత్త కనిపించకుండా చూడాలని, దీనిపై ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. ఏడాది పాలనలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అనూహ్యమైన మార్పులకు నాంది పలికామని, దీనికి గర్వంగా ఉందని అన్నారు.గతంలో గుంటూరు తీర్పు నియోజకవర్గమంటే వెనకబడిన ప్రాంతంగా చూసేవారని, ఐదేళ్లపాడు ప్రజలు తీవ్రంగా విసిగిపోయారని తెలిపారు. తాము అధికారం చేపట్టిన వెంటనే ప్రణాళికాబద్ధంగా రోడ్లు, సీసీ డ్రైన్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ముందడుగు వేశామని తెలిపారు. ఏడాది కాలంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోనే నవశకానికి నాంది పలికిందని చెప్పారు. పారిశ్రామికంగా, అభివృద్ధి పరంగా, సంక్షేమ పరంగా ఆదర్శవంతమైన నిర్ణయాలు తీసుకుందని తెలిపారు.

చైతన్యరథం

## రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్న జూన్ 4: చీఫ్ విప్ జీవీ

● కూటమి ప్రభుత్వం తొలి ఏడాది సాధించిన విజయాలు ప్రారంభం మాత్రమే

● రాజకీయ పతనం, ప్రజల తీర్పును జీర్ణించుకోలేకే వైకాపా నిరసనలు



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్ర చరిత్రలోనే జూన్ 4, 2024, ప్రజల పోరాట దినంగా, గడిచిన ఏడాదంతా సుపరిపాలన సంవత్సరంగా చరిత్రలో చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోనున్నాయన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఏడాది క్రితం సరిగ్గా ఇదే రోజు వైకాపా అవినీతి, అరాచక పాలన వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా నిలిచి, కూటమికి ఘనవిజయం అందించారని హర్షం వ్యక్తం చేశారు. నాడు ప్రజలు ఇచ్చిన తీర్పు బలంతోనే సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారని, ఇలాంటి రోజు ను వెన్నుపోటు దినంగా పాటించడం వైకాపా దివాళకోరుతనం, నీచత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. బుధవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజ నేయులు. మొత్తం 175కి 164 అసెంబ్లీ, 25కి 21 పార్లమెంట్ సీట్లలో కూటమిని గెలిపించిన తీరు తమపై ప్రజల నమ్మకానికి ప్రతి రూపంగా పేర్కొన్నారు. ప్రజల ఆ ఆకాంక్షలు నెరవేర్చేందుకే తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీ లు కట్టుబడి పనిచేస్తున్నాయన్నారు జీవీ. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, భూ కబ్జాలతో ప్రజలను దోచుకుందని, పరిశ్రమల్ని తరి మివేసి యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన వైకాపాకు భిన్నంగా అన్నిరంగాల్లో ఏపీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు చర్యలు చేపడుతున్నారని, ప్రజలంతా కూడా ఆ ప్రయత్నాలను గుర్తిస్తున్నారని తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణ పునఃప్రారంభం, పోలవరం పరుగులే అందుకు కళ్ల ముందు కనిపిస్తోన్న ఉదాహరణలన్నారు. ఏడాదిలో సాధించిన పురోగతి, రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపడానికి బలమైన పునాది వేసిందన్నారు జీవీ. ఇలాంటి పరిస్థితుల్లో అభినందించాల్సింది పోయి ప్రతిపక్ష వైకాపా ఈ విజయ వేడుకలను "వెన్నుపోటు దినం"గా ధర్నాలు చేయడం వారి వక్రబుద్ధిని తెలియజేస్తోందన్నారు. వారి ధర్నాలు, నిరసనలు రాజకీయ పతనం, ప్రజల తీర్పును జీర్ణించుకోలేని నిస్సహాయతనే తెలియజేస్తున్నాయన్నారు. ఇకనైనా జగన్, వైకాపా బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు.

## వైసీపీ వెన్నుపోటు రాజకీయాలపై గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఫైర్

●కూటమి ప్రభుత్వంలో గుడివాడకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాను



గుడివాడ (చైతన్యరథం): వెన్నుపోటు అంటూ నిరసనలు చేస్తున్న వైకాపా వాళ్ళు.... 20 ఏళ్లుగా గుడివాడ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే చేసిన మోసపురిత, వెన్నుపోటు రాజకీయాలపై సమాధానం చెప్పగలరా అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రశ్నించారు. వైసీపీ నిరసనలపై ఎమ్మెల్యే రాము ఫైర్ అయ్యారు. అధికారంలో ఉన్నన్ని రోజులు వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేసిన వ్యక్తులు, ఇంకా సిగ్గు తెచ్చుకోకుండా రోడ్లపైకి వచ్చి డ్రామాలాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పంలో చంద్రబాబు గెలిస్తే బూట్లు పాలిష్ చేస్తా అంటూ ప్రగల్భాలు పలికిన మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు ఎక్కడికి పారిపోయాడన్నారు. గుడివాడలో మాజీ ఎమ్మెల్యే ఆయన అనుచరులు చేసిన అరాచకాలు దుర్మార్గాలకు ఇదే రోజు ప్రజలు మౌనంగా చెప్పిన గట్టి గుణపాఠమే కూటమి విజయమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడలో అరాచక రాజకీయాలకు ఏడాది క్రితమే కాలం చెల్లిపోయిందని, గుడివాడ అభివృద్ధిని ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే సహించే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే రాము హెచ్చరించారు. కూటమి నేతలందరం సమిష్టిగా పనిచేస్తూ గుడివాడ ప్రగతి కోసం కష్టపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## చిరు వ్యాపారులకు తోపుడు బళ్లు, కార్మికుడికి ప్లాట్ ఫామ్ రిక్షా పంపిణీ

●మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో ఇద్దరికి తోపుడు బళ్లు, ఒక్కరికి ప్లాట్ ఫామ్ రిక్షా అందజేత




మంగళగిరి (చైతన్యరథం): నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు చేస్తూ అండగా ఉంటున్నారని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అన్నారు. మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో మంగళగిరి మండలం కురగల్లు గ్రామానికి చెందిన కట్టెపోగు లక్ష్మయ్య, తాడేపల్లి 3వ వార్డుకు చెందిన ఉయ్యాల కోటేశ్వరికి తోపుడు బళ్లు, నిడమర్రు గ్రామానికి చెందిన తాడిశెట్టి రామస్వామికి ప్లాట్ ఫామ్ రిక్షా అందజేశారు. తమకు బండ్లు అందజేయాలని చిరువ్యాపారులు, రిక్షా కార్మికుడు మంత్రి నారా లోకేష్ ని కోరగా స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతుల మీదుగా బుధవారం తోపుడు బండ్లు, ప్లాట్ ఫామ్ రిక్షా అందజేయించారు. లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తోట పార్థసారథి, వల్లభనేని వెంకట్రావులు మాట్లాడుతూ చాలీ చాలని సంపాదతో అద్దె భారంతో ఇబ్బందులు పడుతున్న చిరువ్యాపారులకు సాయం చేయాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ గత ఐదు సంవత్సరాలుగా వారికి అవసరమైన వివిధ రకాల బండ్లు తయారు చేయించి పంపిణీ చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని చిరువ్యాపారులకు మంత్రి నారా లోకేష్ అన్ని రకాలుగా అండగా ఉంటున్నారని అన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.56 లక్షల జడ్పీ నిధులు

●మూడుగ్రామాల ప్రజల పోరాటం... ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవ..

●రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఆదేశాలతో నిధులు మంజూరు



చిలకలూరిపేట (చైతన్యరథం): "గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో అటు పంచాయతీలుగా మనుగడ సాగించలేక... ఇటు మున్సిపాలిటీపరిధిలో అభివృద్ధికి నోచక ఇబ్బంది పడిన మానుకొండవారిపాలెం, గణపవరం గ్రామాల్లో పలు అభివృద్ధిపనులకు నిధులు మంజూరయ్యాయి. మానుకొండవారిపాలెంలో 40లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, నాదెండ్ల మండలం గణపవరంలో నూతన ఫిల్టర్ బెడ్ల నిర్మాణానికి జడ్పీ నిధులు కేటాయిస్తున్నట్టు జిల్లా పరిషత్ కార్యాలయవర్గాలు ధృవీకరించాయి. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి.. రెండు గ్రామాల్లో మొత్తం రూ.56లక్షలతో ఆయా పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలోనే వాటికి సంబంధించిన టెండర్లు ఖరారుచేసి, ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పనులు ప్రారంభించడం జరుగుతుంది. చిలకలూరిపేట మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల మానుకొండవారిపాలెం, గణపవరంతో పాటు పసుమర్రు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, గ్రామసమస్యలను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. గతపాలకులు ఆ మూడు గ్రామాలను ఇష్టానుసారం మున్సిపాలిటీలో విలీనం చేయడంతో అభివృద్ధిలేక.. పంచాయతీలకు ఏ విధమైన నిధులు రాక సమస్యలు ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడిన విషయాన్ని శాసనసభ్యులు అసెంబ్లీ సాక్షిగా కూడా ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. ఎమ్మెల్యే ప్రత్తిపాటి విజ్ఞప్తిపై, ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ చిలకలూరిపేట వచ్చి, గణపవరం గ్రామాన్ని సందర్శించి, మూడుగ్రామాల ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామస్తుల సమిష్టిపోరాటం.. కృష్ణతేజ ఆదేశాలతో ఎట్టకేలకు రెండు గ్రామాల్లోని తాగునీటిసమస్య పరిష్కారానికి రూ.56లక్షల జడ్పీ నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధుల మంజూరుకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా పరిషత్ కార్యాలయ వర్గాలు ధృవీకరించాయి" అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కార్యాలయ వర్గాలు బుధవారం ఒకప్రకటనలో తెలియచేశాయి.

## రైల్వే సమస్యలు పరిష్కరించండి... డీఆర్ఎంతో ఎంపీ కేశినేని సమావేశం

●మూడు నియోజకవర్గాల సమస్యలపై వినతి

●పాల్గొన్న ఎమ్మెల్యేలు బొండా ఉమ, వసంత




విజయవాడ(చైతన్యరథం): ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) బుధవారం సెంట్రల్, పశ్చిమ, మైలవరం నియోజకవర్గాల్లో నెలకొన్న రైల్వే సమస్యలపై ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్‌తో డీఆర్ఎం కార్యాలయంలో సమావేశమయ్యారు. ముందుగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి సెంట్రల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. 2009 నుంచి ఇప్పటివరకు పూర్తికాని గుణదల ఆర్వోబీ ఎల్‌సీ నెంబర్ 7,8,316కి సంబంధించి ఆర్‌యూబీఆర్వోబీకి డీపీఆర్ సిద్ధమైందని, పనులు ప్రారంభం కాలేదని వివరించారు. వాంబే కాలనీ–దేవినగర్ కట్ట వద్ద ప్రజలు రైల్వే ట్రాక్స్ దాటుతూ ప్రమాదాలకు గురి అవుతున్నారని, వాటిని నివారించేందుకు అండర్ పాస్ లేదా ఆర్ యూబీఆర్వోబీ నిర్మించాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా సింగ్‌నగర్ రెండో ఆర్వోబీ గురించి చర్చించారు. ప్రజలు ట్రాఫిక్ కారణంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అనుమతుల కోసం అవసరమైన సహకారం అందిస్తా మని రైల్వే అధికారులకు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే ప్రస్తావించిన కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులు కలిసి జాయింట్ సమావే శం నిర్వహించాల్సి ఉందని, త్వరలో ఆ సమావేశం ఏర్పాటు చేస్తామని రైల్వే అధికారు లు ఎంపీకి తెలిపారు. ఈ సమస్యలపై డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడారు. వీలైనంత త్వరగా ఆ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని సూచించారు.

## నరసరావుపేటలో ఎమ్మెల్యే చదలవాడ పర్యటన



నరసరావుపేట (చైతన్యరథం): పట్టణంలోని చంద్రబాబునాయుడు కాలనీలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు మున్సిపల్ కమిషనర్ జస్వంత్‌రావు కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛ నరసరావుపేటకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి వార్డుల్లో కాలువలలో పూడికను తీసి శుభ్రం చేస్తున్నామన్నారు. వర్షం వచ్చినప్పుడు నరసరావుపేటలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు కాలవల్లో చెత్త వేయకుండా శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని మున్సిపాలిటీ వారికి సహకరించాలని కోరారు.

## ఖబడ్దార్ శంకర్‌రావు... పిచ్చి ప్రేలాపనలు మానుకో : భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు చేసుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని, స్వార్థ రాజకీయాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబడ్దార్ శంకర్‌రావు అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హెచ్చరించారు. సంవత్సరం నుండి నియోజకవర్గంలో శంకరరావు కనిపించడం లేదని, నిన్నటి వరకు వ్యాపారాల కోసం బయటకురాని నువ్వు కూడా మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుతున్నారు. గత 5 సంవత్సరాల కాలంగా వైసీపీ పాలనలో నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో ఇసుక లారీలను తిప్పి రోడ్లను సర్వనాశనం చేశారు. కూటమి అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో 85 కోట్ల అభివృద్ధి పనులు చేశాం. వాటిలో 45కోట్లతో రోడ్లు మరమ్మత్తులు చేయించామని పేర్కొన్నారు.



# దివ్యాంగులకు తోడుగా నీడగా ఉంటాం

నెల్లూరు, (చైతన్యరథం): దివ్యాంగుల కళ్లలో ఆనందం చూసేందుకు.. వారికి తోడుగా నిలిచేందుకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం నిర్వహిస్తున్నామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు అన్నారు. ఎన్నికల ప్రచారంతో దివ్యాంగులు పడుతున్న అవస్థలను ప్రత్యక్షంగా చూసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 100 మంది దివ్యాంగులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డితో కలిసి బుధవారం విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ట్రై సైకిళ్లు అందుకున్న దివ్యాంగులు చెమర్చిన కళ్లతో ఎంపీ వేమిరెడ్డికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల్లో చైతన్యం కలిగించి ఆత్మస్థైర్యంతో జీవించేందుకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ట్రై సైకిళ్ల నిర్వహణ కూడా ఫౌండేషన్ తరఫునే చేపడతామని, ఎక్కడ ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎవరైనా మిస్ అయి ఉంటే తమకు తెలియజేస్తే ట్రై సైకిల్ అందజేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా 170కి పైగా వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అనే పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని, ఆయనకు భగవంతుడి ఆశీసులు మెండుగా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జడ్ శివప్రసాద్ మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమం చేపట్టడం పొలిటికల్ మైలేజీ కోసం కాదన్నారు. రాజకీయాల్లోకి రాకముందు నుంచే సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పల్లెల్లో నీటి ఎద్దడిని నివారించేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎంపీ అందిస్తున్న సహాయ సహకారాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నేతలు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, ఎల్‌సీ రమణారెడ్డి ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.








# జగనన్న కాలనీల పేరుతో ప్లాట్లు అమ్ముకున్నారు

**వైసీపీ నేతలపై ధ్వజమెత్తిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**
**- సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం**
**- బుచ్చిరెడ్డిపాలెం సమగ్రాభివృద్ధే నా ధ్యేయం**
**- ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం**

బుచ్చిరెడ్డిపాళెం, (చైతన్యరథం): అస్తవ్యస్తమైన విధానాలతో గత పాలకులు రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విరుచుకుపడ్డారు. బుచ్చిరెడ్డి పాలెం పట్టణంలోని 7, 8, 9 వార్డులలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా ఆమె ఇల్లిల్లూ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె స్థానిక ప్రజా ప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ పేరుతో జరిగిన అవకతవలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలలో సామాన్యులకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా వైసీపీ నేతలే అమ్ముకున్నారని ఆరోపించారు. కోవూరు నియోజకవర్గంలో అనారోగ్య పీడితులకు దాదాపు 3 కోట్ల రూపాయల వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందజేసి మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఈనెల 12 న తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆగస్టు నాటికి మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు అమలు చేయనున్నారు అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రకటించారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ సమగ్రాభివృద్దే తన ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవజ్ఞులు కావడం వల్లే ఖాళీ ఖజానాతో అధికారం చేపట్టినా ప్రజలకు అవసరమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని ఆమె ప్రశంసించారు. వెన్నుపోటు దినం పేరుతో ప్రజలకు వెన్నుపోటు పొడిచిన నేతలే వీధికెక్కడం హాస్యాస్పదంగా ఉందని ఆమె వైసీపీ నేతలను ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ కమిషనర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీహరి, మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు షేక్ రహమత్, తాళ్ల వైష్ణవి, పుట్ట లక్ష్మీకాంతమ్మ, శ్రీదేవిలతో పాటు టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు బత్తలహరికృష్ణ, షేక్ పర్వీన్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలన గతించిన రోజు

**ఏపీటీడీసీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ**

ఒంగోలు, (చైతన్యరథం): రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనకు చరమ గీతం పాడి సుపరిపాలనకు నాంది పలికినదీ రోజు అని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమపాలలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో 80శాతం హామీలకు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్ను పోటు పొడిచారని అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి అని అన్నారు.వైసిపి ప్రభుత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక కూటమి ప్రభుత్వంపై నిత్యం కుట్ర రాజకీయాలు అసత్య ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వెన్నుపోటు అంటే జగన్ రెడ్డికి అన్ని హక్కులూ ఉన్నాయన్నారు. ఆస్తి కోసం తల్లినీ, చెల్లినీ కోర్టుకు ఈడ్చి వెన్నుపోటు పొడవడం, సొంత బిడ్డలా చూసుకున్న బాబాయ్‌నిగొడ్డలి పోటుతో మట్టుపెట్టి పితృవాత్యలానికి వెన్నుపోటు, తన స్వార్థం కోసం తనను నమ్ముకున్న వాళ్ళని, అధికారులను జైలుకు పంపేలా అవినీతితో వెన్నుపోటు, అధికారం కోసం నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అంటూ నిరుద్యోగులకు వెన్నుపోటు, మద్య నిషేధం అంటూ మహిళలకు వెన్ను పోటు పొడిచి మద్యం ద్వారా వేల కోట్లు అవినీతి చెయ్యడం, నమ్మి ఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలకు, నమ్ముకున్న నాయకులను, కుటుంబ సభ్యులను, అధికారులను అందరినీ వెన్ను పోటు పొడిచాడన్నారు. ఐదేళ్లు అధికారం అనుభవించి వెన్నుపోటును గుర్తించిన ప్రజల చేతుల్లో ఘోర పలితాలు రుచి చూసి వైసీపీలో మార్పురాకపోవడం చూసి నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.



## బడుగు జీవితాల్లో కూటమి వెలుగులు

దొనకొండ, (చైతన్యరథం): మండల కేంద్రమైన దొనకొండలో అంచనా విలువ 167.50 లక్షలతో చేపట్టిన కస్తూరిబాయి పాఠశాల నూతన భవన నిర్మాణానికి బుధవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు. కస్తూరిబాయి పాఠశాలల పక్కా భవనాల నిర్మాణానికి దాదాపు ఏడు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో దొనకొండ ఎంపీడీవో శ్రీదేవి, స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి సాంబశివరావు మోడీ ఆంజనేయులు, నాగవేణి- సుబ్బారావు నాగులపాటి శివకోటేశ్వర రావు పాల్గొన్నారు



# ప్రజలకు సేవ చేయకపోతే వెనుకబడిపోతాం

**- ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు తోడుంటాం - ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి - ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం మనది - ఆత్మీయ సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి**

నెల్లూరు, (చైతన్యరథం): రాజకీయాల్లో ప్రజలకు సేవ చేయకపోతే వెనుకబడిపోతామని, నిత్యం సేవ చేయడమే మన బాధ్యత అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రజలు వారి ఓటుతో తమకు గెలుపును అందించి ఇక్కడి దాకా తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు కనపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రూరల్ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి ఎంపీ వేమిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎన్‌టీ రామారావు విగ్రహానికి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన కూటమి నాయకులను, కార్యకర్తలను మరొకసారి కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. గతేడాది ఇదే రోజు ప్రజలు రికార్డు స్థాయిలో తీర్పు ఇచ్చారని, తాను ఎంపీగా, శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యామన్నారు. ప్రజలకు చేయాల్సిన మంచిపై నిరంతరం పనిచేస్తున్నామన్నారు. ప్రజలకు సేవ చేయాలని, లేదంటే రాజకీయాల్లో వెనుకబడిపోతామన్నారు. రాజకీయం కూడా ఒక పాఠశాలలాంటిదని, నిత్యం నేర్చుకోకపోతే మనుగడ కష్టమన్నారు. గత ప్రభుత్వం కూటమి నాయకులను, కార్యకర్తలను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిందని, ప్రస్తుతం ప్రజలకు కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పాలన అందుతోందన్నారు. పాత, కొత్త నాయకులందరూ కలిసి పని చేస్తేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు క్రమశిక్షణ కలిగిన నాయకుడన్నారు. రాష్ట్రాన్ని తొలి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు.ఆయన నాయకత్వంలోని పార్టీలో తాను చేరడం ఆలస్యమైందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం.. ఈ నెల 12 నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం పథకాలు అమలు అవుతాయన్నారు. రాష్ట్రంలో 1200 కోట్లు పెట్టి రహదారులపై ఉన్న గుంతలను పూడ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కష్టపడుతున్న ఎంపీ వేమిరెడ్డి రూరల్ పై మరింత దృష్టి సారిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. . రూరల్ పరిధిలో రెండు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, బివి నగర్, కొండాయపాలెం వద్ద రైల్వే అండర్ పాసుల మంజూరు ఎంపీ సహకారంతోనే సాధ్యమయ్యాయన్నారు. రూరల్ పరిధిలో కొత్తగా చంద్రన్న పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.

టీడీపీ నేత గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తి జిల్లాలో పుట్టడం అదృష్టమన్నారు. మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ మాట్లాడుతూ దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన ఎంపీ వేమిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు దినంగా ప్రకటించడం దారుణమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణయ్య, టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఇక రైల్లో రూ. 50తో అనంతపురం టూ బెంగళూరు

**రైలు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, కొత్త రైలులో ఎంపీ అంబికా, రైల్వే అధికారులతో కలిసి ప్రయాణం**

**రైలు ఉదయం బయలుదేరితే బాగుంటుందన్న ఎమ్మెల్యే, విజయవాడ రైళ్లకు అదనపు బోగీలు కల్పించాలని విజ్ఞప్తి**

అనంతపురము, (చైతన్యరథం): ఇక నుంచి 50రూపాయలతో అనంతపురం నుంచి బెంగళూరుకు రైలు ప్రయాణం చేయవచ్చని, ఇది ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనకంమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం టూ బెంగళూరు రైలు ప్రారంభోత్సవంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రైల్వే శాఖ అధికారులు, జిల్లా టీడీపీ నాయకులు, మహిళలతో కలసి పాల్గొన్నారు. అనంతపురం నుంచి రైలు ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే సునీత వారితో కలసి అదే రైలులో ప్రసన్నాయపల్లి వరకు ప్రయాణించారు. ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్‌లో రాప్తాడు మండల నాయకులతో కలిసి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు ఘనంగా సన్మానం చేశారు. రైలులో ఉన్న ప్రయాణీకులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నేటితో కూటమి



ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైందన్నారు. ఇంత మంచి రోజు మంచి కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు బెంగళూరుకు వెళ్లాలంటే బస్సుల మీద ఎక్కువగా ఆధారపడే వారని. అంతే కాకుండా ఛార్జీ ఎక్కువగా ఉండేదన్నారు. ఎక్స్ ప్రెస్ రైళ్లు ఉన్నా అందులో సీట్లు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి పార్లమెంట్‌లో మాట్లాడి పుట్టపర్తి- బెంగళూరుకు మధ్య నడిచే రైలును అనంతపురం నుంచి బెంగళూరుకు నడిచేలా చేశారన్నారు. ఇందుకు జిల్లా ప్రజల తరుపున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. కేవలం 50 రూపాయలతోనే ఇక బెంగళూరుకు వెళ్లవచ్చవన్నారు. ఈ రైలు కూలీలు, పేదలకు ఎంతో ఉపయోపగడుతుందన్నారు. ఈ రైలు మధ్యాహ్నం కాకుండా ఉదయం వేళ ప్రారంభిస్తే.. ఉద్యోగులు, ఉదయం పనులకు వెళ్లే వారికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అలాగే సాయంత్రం బెంగళూరు నుంచి బయలుదేరితే అక్కడి నుంచి వచ్చే వారికి కూడా బాగుంటుందన్నారు. మరోవైపు విజయవాడకు వెళ్లే రైళ్లు కూడా చాలా తక్కువగా ఉన్నాయని.. పిల్లల చదువులు, అమరావతికి వెళ్లే వారు సీట్లులేక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై ఎంపీలు చొరవ తీసుకుని విజయవాడకు మరో ప్రత్యేక రైలు కానీ లేదంటే ప్రస్తుతం నడుస్తున్న రైళ్లలో అదనపు బోగీలు ఏర్పాటు చేయాలని, కొండవీడును ప్రతిరోజూ నడిచేలా చూడాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.



# వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ జగన్ రెడ్డి

**ఆస్తి కోసం తల్లికీ చెల్లికీ , మెగా డీఎస్సీ అంటూ యువతకు, మహిళలకు మద్యం లేకుండా చేస్తానని వెన్నుపోటు,బాబాయికి గొడ్డలి పోటు, విరుచుకుపడిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

పాణ్యం, (చైతన్యరథం): వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ పేటెంట్ రైట్ ఉన్న ఒకే ఒక వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి విరచుకుపడ్డారు. బుధవారం కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో టీడీపీ శ్రేణులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ వెన్నుపోటు అంటే జగన్ రెడ్డికి అన్ని హక్కులూ ఉన్నాయన్నారు. ఆస్తి కోసం తల్లినీ, చెల్లినీ కోర్టుకు ఈడ్చి వెన్నుపోటు పొడవడం, సొంత బిడ్డలా చూసుకున్న బాబాయ్‌నిగొడ్డలి పోటుతో మట్టుపెట్టి పితృవాత్యలానికి వెన్నుపోటు, తన స్వార్థం కోసం తనను నమ్ముకున్న వాళ్ళని, అధికారులను జైలుకు పంపేలా అవినీతితో వెన్నుపోటు, అధికారం కోసం నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అంటూ నిరుద్యోగులకు వెన్నుపోటు, మద్య నిషేధం అంటూ మహిళలకు వెన్ను పోటు పొడిచి మద్యం ద్వారా వేల కోట్లు అవినీతి చెయ్యడం, నమ్మి ఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలకు, నమ్ముకున్న నాయకులను, కుటుంబ సభ్యులను, అధికారులను అందరినీ వెన్ను పోటు పొడిచాడన్నారు. ఐదేళ్లు అధికారం అనుభవించి వెన్నుపోటును గుర్తించిన ప్రజల చేతుల్లో ఘోర పలితాలు రుచి చూసి, నేడు ప్రజా పాలనను ఎదుర్కోలేక వెన్నుపోటు అంటూ వెన్ను పోటు బ్రాండ్ అంబాసిడర్ డ్రామా చెయ్యడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, నియోజకవర్గం యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి, కల్లూరు అర్బన్ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజలు కోరుకున్న సంక్షేమాభివృద్ధి ప్రభుత్వం

**చారిత్రక విజయానికి ఏడాది పూర్తి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూరరెడ్డి**

పుట్టపర్తి, (చైతన్యరథం): గత ఏడాది ఇదే నెల నాలుగవ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించి ఏడాది పూర్తయిన సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రెస్ నోట్ విడుదల చేశారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని, సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచి



ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ప్రజా తీర్పు కూటమి ప్రభుత్వం బాధ్యతను మరింత పెంచిందని, చంద్రబాబు నాయుడు పాలనానుభవం, పవనన్న ఆశయానికి నరేంద్ర మోదీ ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైందని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని, ప్రజల ఆకాంక్షలు తప్పక నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. తనని వెన్నంటే ఉండి ముందుకు నడిపిస్తున్న మామ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిదని, వారి మార్గంలో ప్రజాసేవే లక్ష్యంగా నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

# చిత్తశుద్ధి గల మారాజులు

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు గిరిజనుల జేజేలు**

**- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి వరప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): గిరిజనుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ అన్నారు. ఇటీవల రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులుగా ఎన్నికైన ఆయన బుధవారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరహరి వరప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ ఆదేశాలతో రాష్ట్రంలో గిరిజనులు అధికంగా ఉన్న ప్రాంతాలు, గూడేలు, తాండాలు, గ్రామాల్లో పర్యటించి వారి స్థితిగతులను తెలుసుకున్నానన్నారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అమలు చేసిన గిరిజన వ్యతిరేక విధానాలను గిరిజన ప్రజల్లోకి తీసుకువెళ్లి వారి ఓట్లను కూటమికి పార్టీలకు వేయించి తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించి పార్టీ కోసం పనిచేసిన నాయకులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. రాష్ట్ర గిరిజన సలహా మండలిలో శభావత్ సోమ్లా నాయక్, పొన్నర్సు వెంకటపతి, సవర మాలయ్య, రావుల కొండలు, వివిధ గిరిజన తెగల నుంచి గిరిజనుల కోసం పనిచేస్తున్న నాయకులను నియమించడం ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. యువనేత నారా లోకేష్‌కి యావత్ రాష్ట్ర గిరిజన ప్రజానీకం రానున్న 40 సంవత్సరాలు అండగా నిలుస్తుందని, నిలవాలని గిరిజన జాతికి నరహరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులుగా నూతనంగా నియమితులైన సోమ్లా నాయక్, వెంకటపతి, సవర మలయ్య, కొండలకు నరహరి సత్కార కార్యక్రమం నిర్వహించారు.




# జగన్‌రెడ్డిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలి

**టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న**

విజయవాడ(చైతన్యరథం): జగన్‌రెడ్డిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలని కోరుతూ విజయవాడ పశ్చిమ తహసీల్దారు కార్యాలయంలో టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుధవారం వినతిపత్రం అందజేశారు. రౌడీ షీటర్లను నగరం నుంచి బహిష్కరించినట్లుగానే ఆయనను రాష్ట్రం నుంచి బహిష్కరించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడేలా వ్యవహరించే వాళ్లకు ఈ రాష్ట్రంలో చోటు లేదన్నారు. పక్క రాష్ట్రాల్లో ఆస్తులు ఉన్న జగన్‌రెడ్డి అక్కడకే వెళ్లాలన్నారు. చంద్రబాబు పడి లేచిన కెర టం, దేశ రాజకీయాల్లో మకుటం లేని



మహారాజు అన్నారు. ఓడినా గెలిచినా రాజకీ యాల్లో చిరస్థాయిగా చంద్రబాబు నిలిచిపోతారు. దేశంలో మోదీని రాష్ట్రంలో చంద్రబాబును ఎవరూ ఓడించలేరు. అభివృద్ధిని అడ్డుకోలేరన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ గాడిన పెడుతున్నారని తెలిపారు.

# బుద్ధి చెప్పినా తీరుమారని వైసీపీ

**అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి**

ఏపీలో వెన్నుపోటుదారుని గ్యాంగ్ మొత్తం ఒక్కసారి బయటకొచ్చిందని.. వైసీపీ నాయకులనుద్దేశించి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా వారు చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమంపై ఆయన



తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగే దొంగ అన్నట్టుగా ఉంది జగన్ రెడ్డి వ్యవహారం అంటూ విరుచుకపడ్డారు. జగన్ రెడ్డికి మించిన వెన్నుపోటు దారుడు, కత్తిపోటు దారుడు మరెవరూ ఉండరన్నారు. వాటికి ఆయనే బ్రాండ్ అంబాసిడర్ అంటూ ఎద్దేవా చేశారు. తల్లిని చెల్లిని తరిమేసి బాబాయిని ఏం చేశాడో అందరూ చూశారన్నారు. ఆయనకు విలువల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో సీట్లు గెలిచిందని.. మీరు కేవలం 6 శాతం సీట్లు గెలిచిన విషయం మర్చిపోయారా అంటూ నిలదీశారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా వైసీపీని భూస్థాపితం చేయాలనే ప్రజలు ఇలాంటి తీర్పునిచ్చారన్నారు. రాష్ట్రంలో ప్రజల సమస్యల కంటే ఆయన ఎక్కువగా శవ రాజకీయాలు చేస్తున్నారన్నారు. రౌడీ షీటర్లను, గంజాయి స్మగ్లర్లను పోలీసులు దండిస్తే వారిని పరామర్శించేందుకు జగన్ వెళ్లారంటే ఆయన మనస్తత్వం ఎలాంటిదో అందరికీ అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా వైసీపీ తన పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే ఆ పార్టీని శాశ్వతంగా భూస్థాపితం చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# జూలై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. ఆ రోజు ఉదయం 11లకు రాజ్యసభ, లోక్‌సభ సమావేశమవుతాయని వెల్లడించారు. ఈఆగస్ట్ 12 వరకు ఈ సమావేశాలు జరుగుతాయన్నారు. సమావేశ తేదీలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని పార్లమెంట్ వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు.

ఓ పక్క విపక్షాలు ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశ పర్చాలని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రిజిజు స్పందిస్తూ.. వర్షాకాల సమావేశాల్లో అన్ని అంశాలను పార్లమెంట్ నిబంధనల ప్రకారం చర్చిస్తామని చెప్పారు.

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కీలకమైన బీమా సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముందని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు తెలుస్తోంది. మీడియా నివేదికల ప్రకారం, బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. ఇది త్వరలో ఆమోదం కోసం కేబినెట్ ముందుకు రానుంది. క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాత ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టే ప్రక్రియను ప్రారంభిస్తుంది. గతంలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు రెండు భాగాలుగా జరిగాయి. మొదటి సమావేశం జనవరి 31న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకూ కొనసాగింది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల రెండవ భాగం మార్చి 10న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిసింది.

# తప్పుడు ఇంజెక్షన్..ఆరు ప్రాణాలు బలి

- రోగులకు యమపాశంలా వైద్య సిబ్బంది నిర్లక్ష్యం
- ఒడిశా ఆసుపత్రిలో దారుణం



సిమిలిగుడ: వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ఆరు నిండు ప్రాణాలను బలితీసుకుంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు నర్సు తప్పుడు ఇంజెక్షన్ ఇవ్వడంతో వారు ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాలో కోరాపుట్ జిల్లా కేంద్రంలోని సాహిద్ లక్ష్మణ్ నాయక్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.

ఈ ఆసుపత్రిలోని ఐసీయూ, సర్జికల్ వార్డుల్లో చికిత్స పొందుతున్న ఐదుగురు రోగులు మంగళవారం రాత్రి గంటల వ్యవధిలో ప్రాణాలు కోల్పోయారు. వీరు మరణించడానికి కొన్ని నిమిషాల ముందు ఆసుపత్రి సిబ్బంది వీరికి రెండో రౌండ్ ఇంజెక్షన్లు వేసినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అర్ధరాత్రి సమయంలో ఓ నర్సు వచ్చి మా పక్కన ఉన్న ముగ్గురు రోగులకు ఇంజెక్షన్ ఇచ్చారు. మా సోదరికి కూడా అలాంటి సూది మందే వేశారు. ఆ తర్వాత కొన్ని క్షణాలకే ఆమె నొప్పితో విలవిల్లాడిపోయింది డాక్టర్ వచ్చి పరీక్షించేలోగానే ప్రాణాలు కోల్పోయిందని ఓ మృతురాలి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆందోళన కొనసాగుతుండగానే.. బుధవారం ఉదయం కూడా ఐసీయూలో చికిత్స పొందుతున్న మరో రోగికి ఇంజెక్షన్ ఇచ్చారు. కాసేపటికే ఆ రోగి కూడా ప్రాణాలు కోల్పోవడంతో మృతుల సంఖ్య 6కు చేరింది.

చనిపోయిన రోగులంతా ఈ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారని, సర్జరీ తర్వాత వారి ఆరోగ్యం మెరుగ్గానే ఉందని మృతుల కుటుంబసభ్యులు తెలిపారు. ఎప్పుడైతే ఇంజెక్షన్ డోసు ఇచ్చారో.. ఆ తర్వాతే వారి ఆరోగ్యం ఉన్నట్టుండి క్షీణించిందని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసుపత్రి సిబ్బంది పై వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. పోస్టుమార్టం తర్వాతే మృతికి గల కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు. ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం ఇంకా స్పందించలేదు. మరోవైపు, కాంగ్రెస్ నేతలు వైద్య కళాశాల వద్ద ధర్నాకు దిగారు. నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై దర్యాప్తు జరిపిస్తామని కోరాపుట్ జిల్లా కలెక్టర్ వి. కీర్తి వాసన్ విలేకరులకు తెలిపారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం సహాయం కోరుతామన్నారు.

# ఆపరేషన్ శివ! అమర్‌నాథ్ యాత్రకు పటిష్ట భద్రత



న్యూఢిల్లీ: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి, పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో అమర్‌నాథ్ యాత్రపై కేంద్రం అప్రమత్తమయింది. కాశ్మీర్‌లో మరికొద్ది రోజుల్లో అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్రకు ముందు ఉగ్రదాడి జరిగే అవకాశముందని కేంద్రం అంచనా వేస్తోంది. దీంతో అమర్‌నాథ్ యాత్రికుల భద్రత కోసం 'ఆపరేషన్ శివ'ను కేంద్రం చేపట్టనుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా అమరనాథ్ యాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు యాత్రికులకు పటిష్టమైన భద్రత కల్పించనున్నారు.

అమర్‌నాథ్ యాత్ర సమయంలో ఆ మార్గంలో హై అలర్ట్ కొనసాగించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ఉన్నతాధికారులను స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో యాత్రా నివాస్ నుంచి ఈ యాత్ర కొనసాగే ప్రాంతమంతా అత్యంత పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయనున్నారు. ఉన్నతాధికారులు, పోలీస్, పారా మిలటరీ ఉన్నతాధికారులు ఇప్పటికే ఈ మార్గంలో భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు జమ్ము,కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సైతం ఈ యాత్ర భద్రతపై ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు.

ఈ మార్గంలో, బేస్ క్యాంపులు, సున్నితమైన ప్రాంతాలలో దాదాపు 50 వేల మందికిపైగా సైనికులను మోహరించనున్నారు. అలాగే డ్రోన్లు, హెలికాఫ్టర్లతో నిరంతర నిఘా కొనసాగించనున్నారు. మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. ఇక ఈ మార్గం మొత్తం సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. యాత్రికుల భద్రతే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. అమరనాథ్ ప్రాంతానికి వెళ్లే మార్గంలో భద్రతా బలగాలు ఇప్పటికే 3డీ మ్యాపింగ్ నిర్వహించాయి. గుహలోకి వెళ్లే భక్తులు.. తిరిగి బయటకు వచ్చే మార్గాల వద్ద భద్రతను మదింపు చేస్తున్నారు. ఈ యాత్రలో యాత్రికుల భద్రత కోసం దాదాపు 50 కంపెనీలకు చెందిన పారా మిలటరీ బలగాలను రంగంలోకి దింపనున్నారు.

ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభమై.. ఆగస్ట్ 9వ తేదీతో ముగియనుంది. జులై 3వ తేదీన తొలి బ్యాచ్ యాత్రికులు శ్రీనగర్ నుంచి బస్సుల్లో ఈ యాత్రకు బయలుదేరి వెళ్లనున్నారు. హిమాలయాల్లో దాదాపు 3880 మీటర్ల ఎత్తులోని అమర్‌నాథ్ గుహలో శివుడిని దర్శించుకునేందుకు ఇప్పటికే వేలాది మంది భక్తులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న సంగతి తెలిసిందే.

# చిన్నారి వీడియోతో..
## కేరళ అంగన్‌వాడీల మెనూలో మార్పులు




తిరువనంతపురం: అంగన్వాడీలో ఉప్మాకు బదులు బిర్యానీ, చికెన్ ఫ్రై కావాలి అంటూ.. బుజ్జిబుజ్జి మాటలతో ఓ చిన్నారి కోరిన వీడియో గతంలో వైరల్ కాగా, తాజాగా ఆ బుడతడి కోరిక ప్రకారం కేరళ లోని అంగన్వాడీ మెనూల్లో మార్పులు జరిగాయి. బుధవారం అంగన్వాడీల పునఃప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో కేరళ మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి వీణా జార్జ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అంగన్వాడీ కేంద్రాలకు కొత్త మెనూను ప్రకటించారు. అందులో ఎగ్ బిర్యానీ, పులావ్, దాల్ పాయసం, సోయా డ్రై కర్రీ, లడ్డూలను చేర్చారు. అంగన్వాడీ కేంద్రాలన్నింటికీ ఒకేరకమైన మెనూను అమలుచేయడం ఇదే తొలిసారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటివరకు వారానికి రెండుసార్లు అందించే పాలను ఇకపై మూడుసార్లు అందించనున్నట్లు తెలిపారు.

గత ఫిబ్రవరిలో అలప్పుజకు చెందిన చిన్నారి శంకు వీడియో బాగా వైరల్ అయ్యింది. అందులో ఇంట్లో బిర్యానీ తింటూ ఆ చిన్నారి.. అంగన్వాడీలో ఉప్మాకు బదులు బిర్యానీ, చికెన్ ఫ్రై కావాలంటూ తన తల్లిని అడిగాడు. ఆ ముద్దుముద్దు మాటలను తల్లి వీడియో తీసి, పోస్ట్ చేయడంతో అది వైరల్ అయ్యింది. ఇదికాస్తా వీణా జార్జ్ దృష్టికి వచ్చింది. దీనిపై ఆమె స్పందిస్తూ.. ప్రస్తుతం పెడుతున్న ఆహారాన్ని పరిశీలించి, మార్పులు చేస్తామని ఫేస్‌బుక్‌లో ఓ వీడియో ద్వారా హామీ ఇచ్చారు. ఇక, శంకు వీడియోకు నెటిజన్లు కూడా స్పందిస్తూ.. అంగన్వాడీ పిల్లలకు మరింత మెరుగైన ఆహారం అందించాలని కోరారు.

# ఇరాన్‌లో కిడ్నాపైన పంజాబ్ యువకులు క్షేమం




ఇరాన్‌లో గత నెల కిడ్నాప్‌నకు గురైన ముగ్గురు భారత యువకుల ఆచూకీ లభించింది. దుండగుల చెరలో ఉన్న బాధిత యువకులను టెహ్రాన్ పోలీసులు కాపాడి. బయటకు తీసుకొచ్చారు. ఈ విషయాన్ని భారత్‌లోని ఇరాన్ ఎంబసీ 'ఎక్స్' ద్వారా వెల్లడించింది. పంజాబ్‌కు చెందిన సంప్రీత్, అమృత్‌పాల్, జస్పాల్.. ఉద్యోగాల కోసం ఏజెంట్ల సాయంతో ఢిల్లీ మీదుగా దంకీ రూట్‌లో ఆస్ట్రేలియాకు బయల్దేరారు. వారిని తీసుకువెళ్లిన ఏజెంట్లు తాత్కాలికంగా బస చేద్దామని నమ్మించి ఇరాన్ తీసుకెళ్లారు. అక్కడ వీరు కిడ్నాప్‌నకు గురైనట్లు బాధిత యువకుల కుటుంబ సభ్యులు పంజాబ్‌లోని అధికారులను ఆశ్రయించారు. విడుదల చేయాలంటే డబ్బు ఇవ్వాలని కిడ్నాపర్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో దీంతో పంజాబ్ ప్రభుత్వం ఈ విషయాన్ని ఇరాన్ లోని భారత రాయబార కార్యాలయం దృష్టికి తీసుకువెళ్లింది. వారు సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసిన టెహ్రాన్ పోలీసులు యువకుల కోసం గాలింపు చేపట్టారు. దక్షిణ టెహ్రాన్లోని వెరామిన్ ప్రాంతంలో బందీలుగా ఉన్న వీరిని విడిపించారు. ప్రస్తుతం ఈ కేసును ఇరాన్ విదేశీ వ్యవహారాల శాఖలోని కాన్సులర్ విభాగం పరిశీలిస్తోందని, సంబంధిత న్యాయ అధికారులతో చర్చలు జరుపుతోందని ఎంబసీ పేర్కొంది. ఈ కేసు న్యాయ ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు టెహ్రాన్‌లోని భారత ఎంబసీతో పంచుకుంటున్నట్లు తెలిపింది.

# పాక్‌కు గూఢచర్యం: మరో యూట్యూబర్ అరెస్ట్



రూపనగర్: పాకిస్థాన్‌కు రహస్య సమాచారం చేరవేస్తున్న మరో యూట్యూబర్‌ను పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. పహల్గాంలో ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్వర్క్‌పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. అధి కారులు తెలిపిన వివరాల ప్రకారం.. రూపనగర్ జిల్లాలోని మహలాన్ గ్రామానికి చెందిన జస్బీర్ సింగ్ 'జాన్ మహల్ అనే పేరుతో ఓ యూట్యూబ్ చానెల్ నిర్వహిస్తున్నాడు. ఇతడి ఛానెల్‌కు 1.1మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారి, ఆ దేశ గూఢచార సంస్థ ఐఎస్‌ఐకు పనిచేస్తున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న షకీర్ అలియాస్ జుట్ రాందావాతో జస్బీర్ సింగ్ సంబంధాలు కొనసాగిస్తున్నాడు. పాక్ రాయబార కార్యాలయ అధికారి ఎహసాన్ ఉర్ రహీం అలియాస్ దానిష్ కూడా ఇతడితో టచ్ లో ఉన్నాడు. ఇటీవల గూఢచర్యం కేసులో అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో సైతం ఇతడికి దగ్గరి సంబంధాలు ఉన్నట్లు తేలింది. దానిష్ ఆహ్వానం మేరకు ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలో జరిగిన జాతీయ దినోత్సవానికి కూడా సింగ్ హాజరయినట్లు గుర్తించారు. 2020, 21, 24లలో ఇతడు పాకిస్థాన్‌లో పర్యటించాడు. నిందితుడికి సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించి పరీక్షించగా పాకిస్థాన్‌కు చెందిన అనేకమంది నంబర్లు బయటపడ్డాయి. జ్యోతి అరెస్ట్ నేపథ్యంలో వాటిని తొలగించేందుకు ప్రయత్నించాడనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కేసు నమోదు చేసుకొని పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. పాక్‌కు గూఢచర్యం కేసులో పంజాబ్లో ఇప్పటివరకు ఏడుగురు అరెస్ట్ అయ్యారు.

# మా విధానానికి పూర్తి వ్యతిరేకం

## అమెరికా న్యూక్లియర్ డీల్‌పై ఖమేనీ విమర్శలు



ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఒమన్ రాజధాని మస్కట్లో జరిగిన పరోక్ష సమావేశంలో చర్చలు కొనసాగించాలని రెండు దేశాలు నిర్ణయించుకోవడంతో ఈ విషయంలో తొలి అడుగుపడింది. కాగా అణు ఒప్పందంపై యూఎస్‌నుంచి వచ్చిన తొలి ప్రతిపాదనను ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ విమర్శించారు. యూఎస్ ప్రతిపాదన తమ చర్యలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించారు. దేశంలో 100 న్యూక్లియర్ పవర్ ప్లాంట్లున్నా దేశం సుసంపన్నం కాకుంటే అవి ఉపయోగపడవని.. మళ్లీ నిధుల కోసం అమెరికా ముందు చేయి చాపాల్సి వస్తుందని ఖమేనీ అన్నారు. అయితే అమెరికాతో అణు ఒప్పందాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నట్టు మాత్రం పేర్కొనలేదు. అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ యూఎస్ ప్రతిపాదన గురించి ఎటువంటి సమాచారం బయటకు రాలేదు. అయితే ఆక్సియోస్ అనే వార్తా వెబ్‌సైట్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇరాన్ తన చుట్టుపక్కల దేశాలతో కలిసి యురేనియం శుద్ధి కోసం ఒక కన్సార్టియంను ఏర్పాటు చేయాలని అమెరికా ప్రతిపాదించింది. కానీ దీనివల్ల టెహ్రాన్‌కు ఎంత నష్టం వాటిల్లుతుందనే విషయం తెలియరాలేదు. ఇరుదేశాల మధ్య ఇది విఫలమయితే ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఇరాన్ ఆర్థికవ్యవస్థ మరింత పతనమయ్యే అవకాశం ఉంది. మరోవైపు మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉంది.

ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు కొద్దికాలంగా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈక్రమంలోనే మరోసారి అణుఒప్పందం కుదుర్చుకోవడానికి ట్రంప్ సంసిద్ధత వ్యక్తంచేశారు. దీనిపై ఇటీవల ఒమన్‌లో ఉన్నతస్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చలు నిర్మాణాత్మకంగా జరిగి ఫలవంతం అయ్యాయని చర్చల్లో పాల్గొన్న అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ పేర్కొన్నారు. న్యూక్లియర్ డీల్ కుదరకపోతే సైనిక చర్యలకు దిగుతామంటూ ట్రంప్ హెచ్చరికలు కూడా చేశారు. ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు చేయడానికి ఇజ్రాయెల్ కూడా ఎదురుచూస్తోందని అన్నారు. ఇరాన్‌తో గతంలో అణుఒప్పందం చేసుకున్న అమెరికా.. 2018లో ట్రంప్ హయాంలోనే దానినుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

## జర్మనీలో బయటపడిన

# రెండోప్రపంచ యుద్ధంనాటి బాంబులు




జర్మనీలోని కొలోన్ నగరంలో రెండో ప్రపంచ యుద్ధం సమయంలోని మూడు బాంబులను కనుగొన్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. దీంతో అప్రమత్తమయిన అధికారులు బాంబులున్న ప్రాంతానికి సమీపంలోని 20వేల మందికి పైగా ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలించారు. వారికి నగరానికి సమీపంలోని పలు చర్చిలు, క్రీడా మైదానాల్లో ఆశ్రయం కల్పించినట్టు పేర్కొన్నారు. కొలోన్ నగరానికి కొంతకాలం పాటు రవాణా మార్గాలు కూడా మూసివేసినట్టు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నగరవ్యాప్తంగా అంబులెన్సులు, భద్రతా బలగాలను మోహరించామన్నారు.

రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీపై వేసిన బాంబుల్లో పేలని మూడు బాంబులను సోమవారం గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిని అమెరికా తయారు చేసినట్లుగా భావిస్తున్నారు. వీటిలో రెండు బాంబుల బరువు చెరో 1,000 కిలోలు ఉండగా.. మరొకటి 500 కిలోలు ఉన్నట్టు గుర్తించామన్నారు. బాంబులను నిర్వీర్యం చేయడానికి ప్రత్యేక బృందాలు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతానికి 1,000 మీటర్ల వరకు డేంజర్ జోన్‌గా ప్రకటించామన్నారు. ప్రమాదవశాత్తు ఈ బాంబులు పేలితే.. కిలో మీటర్లమేర తీవ్ర ప్రభావం ఉంటుందని తెలిపారు. 1939లో పోలండ్‌పై జర్మనీ దాడితో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే హిట్లర్ ఆధ్వర్యంలోని నాజీ సేనలను అణచివేసేందుకు అమెరికా, బ్రిటన్ దళాలు.. జర్మనీపై వేలకొద్ది బాంబులు వేశాయి. ఇప్పటికీ జర్మనీలో పెద్దసంఖ్యలో పేలని బాంబులు అప్పుడప్పుడు బయటపడుతుంటాయి. 2017లో ఫ్రాంక్‌ఫర్ట్‌లో 1.4 టన్నుల బాంబు లభ్యమైంది. 2024లో 31 బాంబులను కనుగొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మన్ నగరాలపై 15 మిలియన్ బాంబులు వేయగా.. వాటిలో 20శాతం బాంబులు పేలకుండా అలాగే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

# ఫంగస్‌ను స్మగ్లింగ్ చేస్తూ..

## అమెరికాలో ఇద్దరు చైనీయుల అరెస్ట్ - ఆగ్రోటెర్రరిజంపై అనుమానాలు?



అమెరికాలో ఇద్దరు చైనా జాతీయులు అరెస్టయ్యారు. ప్రమాదకరమైన ఫంగస్‌ను స్మగ్లింగ్ చేస్తున్నారన్న ఆరోపణలతో ఇటీవల వారిని అరెస్టుచేశారు. "అత్యంత తీవ్రమైన జాతీయభద్రతా ముప్పు" అని ఈ వ్యవహారంపై ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్బీఐ) చేసిన హెచ్చరిక ఆందోళన కలిగిస్తోంది. ఈ చర్యల వల్ల ఆహారసరఫరా దెబ్బతిని, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడొచ్చని హెచ్చరించింది. ఈ సమయంలో ఆగ్రోటెర్రరిజం పదంపై చర్చ మొదలైంది. అగ్రికల్చరల్ టెర్రరిజాన్ని అగ్రోటెర్రరిజం అని పిలుస్తారు. ఒక దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీసేందుకు, ఆహార కొరత లేక సామాజిక అశాంతిని కలిగించే ఉద్దేశంతో వ్యవసాయ రంగంలోకి తెగుళ్ళు, వ్యాధులు, వ్యాధికారకాలను ఉద్దేశపూర్వకంగా ప్రవేశపెట్టడాన్నే ఆగ్రోటెర్రరిజం అంటారు. మామూలుగా ఉగ్రవాద చర్యల్లో భాగంగా పౌరులు, మౌలిక సదుపాయాలపై దాడులు జరుగుతుంటాయి. కానీ ఈ కొత్తతరహా ఉగ్రచర్యల్లో మొక్కలు, పాడిసంపద, కీలకమైన ఆహార వ్యవస్థలు టార్గెట్‌గా మారతాయి. ప్రస్తుతం అరెస్టయిన చైనా వ్యక్తుల దగ్గర ఫుసేరియా గ్రామినేరమ్ అనే ఫంగస్‌ను గుర్తించారు. ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా వంటి ఖండాల్లో దీనిఉనికి ఉంది. దీనిని సరిహద్దులను దాటించడంపై కఠిన నియంత్రణలు ఉన్నాయి. ఇది కొత్త ప్రాంతాల్లో వ్యాపిస్తే... తీవ్రస్థాయి పరిణామాలు ఉండటంతో అనుమతి లేకుండా తరలించడానికి వీల్లేదు. ఈ వ్యాధికారకం బారినపడితే గోధుమ, బార్లీ, ఓట్స్, మొక్కజొన్నవంటి పంటలకు ఫ్యూసేరియా హెడ్ బ్లైట్ సోకుతుంది. ఇది మొక్కల పూతను దెబ్బతీస్తుంది. ధాన్యం దిగుబడి గణనీయంగా పడిపోతుంది. నష్టం అక్కడికే పరిమితం కాదు. ఈ వ్యాధికారకం బారిన పడిన ధాన్యాలు వామిటాక్సిన్ అని పిలిచే విషపూరితాలతో కలుషితమవుతాయి. పంట పరిమాణంలో తేడా కనిపించనప్పటికీ.. దానిబారిన పడిన ధాన్యం ఆహారం, మేతకు పనికిరాకుండా పోతుంది. ఒకవేళ ఆ ధాన్యాన్ని తిన్న మనుషులు, జంతువులపైనా ప్రభావం ఉంటుంది. ఈ ఫ్యూసేరియా హెడ్ బ్లైట్‌వల్ల వ్యవసాయ రంగానికి ప్రతిఏటా బిలియన్ల డాలర్ల నష్టం వాటిల్లుతోంది. ఒక్క అమెరికాలోనే ఈ తెగులు వ్యాపించడం వల్ల గోధుమ, బార్లీ రైతులకు 1990ల నుంచి మూడు నుంచి నాలుగు బిలియన్ల డాలర్ల నష్టం వాటిల్లుతోందని అంచనా. 1993, 1998 సంవత్సరాల్లో కొన్ని ప్రాంతాల్లో ఆ నష్టం తీవ్రత 50శాతం వరకు ఉంది. ఈ దిగుబడి నష్టాలతోపాటు విషపదార్థాల కారణంగా వాటిని తొలగించేందుకు ధాన్యాన్ని ప్రాసెస్ చేయాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఇది ఆర్థిక నష్టాన్ని మరింత పెంచుతోంది. ఇప్పటివరకైతే ఆగ్రోటెర్రరిజం దాడులు జరిగిన సందర్భాలు అత్యంత అరుదు. ఇలాంటి చర్యలతో వ్యవసాయ రంగం సులభంగా దెబ్బతింటుంది. కోలుకోవడం మాత్రం చాలా నెమ్మదిగా ఉంటుంది. అందుకే నిఘా, బయో సెక్యూరిటీ ఏజెన్సీలు ఈ తరహా ముప్పు అడ్డుకునేందుకు ఎప్పటికప్పుడు ఓ కన్నేసి ఉంచుతున్నాయి.



# ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు

## మిలటరీ డీల్ ఆఫరిచ్చిన బ్రిటన్

ఇటీవల రష్యాలోని వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీగా డ్రోన్ దాడులకు పాల్పడడంతో మాస్కోకు చెందిన 41 యుద్ధ విమానాలు ధ్వంసమైన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో కీవ్‌కు భారీ సంఖ్యలో డ్రోన్లను సరఫరా చేయడానికి బ్రిటన్ ముందుకువచ్చింది. 2026 ఏప్రిల్‌నాటికి ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు అందజేస్తామని హామీ ఇచ్చింది. ఆ దేశానికి ఇచ్చే 4.5 బిలియన్ పౌండ్ల మిలిటరీ మద్దతులో ఈ 350 మిలియన్ పౌండ్ల డ్రోన్ ప్యాకేజీ భాగమని పేర్కొంది. స్వతంత్రంగా ఉత్పత్తి చేసిన స్ట్రాటజిక్ డిఫెన్స్ రివ్యూను బ్రిటన్ ప్రభుత్వం ఆమోదించింది. రష్యన్ దురాక్రమణతో సహా ఉద్భవిస్తున్న మరిన్ని ముప్పులను ఎదుర్కోవడానికి కీవ్‌కు మిలిటరీ మద్దతు ఇస్తున్నట్టు తెలిపింది. బ్రస్సెల్స్‌లో నిర్వహించనున్న 50 దేశాల ఉక్రెయిన్ డిఫెన్స్ కాంటాక్ట్ గ్రూప్ సమావేశంలో బ్రిటన్ రక్షణ కార్యదర్శి జాన్ హీలీ ఈ ప్రకటన చేయనున్నారు. రష్యావద్ద అపారమైన క్షిపణి సంపద ఉంది. ఆ దేశంతో పోలిస్తే ఉక్రెయిన్ దగ్గర భారీ ఆయుధాలు లేకపోవడంతో కీవ్‌ను యుద్ధాల కొరత వెంటాడుతోంది. ముఖ్యంగా గగనతల రక్షణ వ్యవస్థ లేకపోవడంతో రష్యా చేసే క్షిపణులు, డ్రోన్ల దాడులను తట్టుకోలేకపోతోంది. దీంతో రిమోట్ సాయంతో సుదీర్ఘంగా ప్రయాణించగలిగే డ్రోన్ల వ్యవస్థను అభివృద్ధి చేసుకుంది. వీటితో తాజాగా రష్యాలోని అనేక ప్రాంతాల్లో భారీ దాడులకు పాల్పడింది.

గతంలోనూ రష్యా సైనిక స్థావరాలు, చమురు బావులపై దాడులు చేసేందుకు ఉక్రెయిన్ వీటిని ప్రయోగించింది. భవిష్యత్తులో రష్యా ఆక్రమణలను ఎదుర్కోవడానికి మరిన్ని డ్రోన్లు సరఫరా చేయాలని మిత్ర దేశాలను కోరింది. మాస్కో కీవ్‌పై భీకర దాడులకు పాల్పడుతుండడంతో.. రష్యా దాడులనుంచి తమ దేశాన్ని రక్షించుకోవడానికి పలు పశ్చిమ దేశాలు, బ్రిటన్, అమెరికా ఉక్రెయిన్‌కు ఆయుధాలను పంపిణీ చేస్తున్నాయి. ఇటీవల రష్యాపై దీర్ఘశ్రేణి ఆయుధాలు ప్రయోగించకుండా ఉక్రెయిన్‌పై ఉన్న ఆంక్షలను పశ్చిమ దేశాలు తొలగించడంతో కీవ్‌కు దీర్ఘశ్రేణి ఆయుధాలు ప్రయోగించే అవకాశం లభించింది.

# సారీ, ఇక భరించలేను

## ట్రంప్ 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'పై మస్క్ విసుర్లు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ శాఖనుంచి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇటీవల వైదొలిగిన సంగతి తెలిసిందే. దీనికి ముందు ట్రంప్ పాలకవర్గం తీసుకొచ్చిన ట్యాక్స్ బిల్లుకు వ్యతిరేకంగా గళం విప్పారు. తాజాగా మరోసారి మస్క్ ఈ బిల్లుపై స్పందించారు. ఇది ఒక చెడ్డ బిల్లు అని, దీని కారణంగా అమెరికన్లపై అధిక భారం పడుతోందని వ్యాఖ్యానించారు. ఈ బిల్లును ఉద్దేశిస్తూ మస్క్ ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. 'నన్ను క్షమించండి. నేను ఇంతకంటే భరించలేను. ఇది అత్యంత దారుణమైనది. కాంగ్రెస్‌లో తీసుకొచ్చిన బిల్లు చాలా చెడ్డది. అది తప్పు అని మీకు తెలుసు. అయినా ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారంటే అది మీకే అవమానం' అని రాసుకొచ్చారు. ఈసందర్భంగా ఈ బిల్లు కారణంగా ద్రవ్యలోటు 2.5 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని హెచ్చరించారు. దీంతో అమెరికన్లపై భరించలేని భారం పడుతోందన్నారు.

మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలను వైట్ హౌస్ ఖండించింది. ఈ బిల్లుపై మస్క్ అభిప్రాయం ఏంటనేది అధ్యక్షుడు ట్రంప్‌నకు తెలుసని ప్రెస్ సెక్రటరీ కరోలినా లివిట్ పేర్కొన్నారు. ఇది ట్రంప్ అభిప్రాయాన్ని మార్చదన్నారు. రానున్న బిల్లు గొప్పదని, ఆయన దానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ బిల్లుపై మస్క్ చేసిన వ్యాఖ్యలు తనను నిరాశపరిచాయని హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ పేర్కొన్నారు. కాగా.. ట్రంప్‌నకు వ్యతిరేకంగా గళం విప్పిన మస్క్‌కు రిపబ్లికన్ల నుంచి మద్దతు లభిస్తోంది. మస్క్ చెప్పింది నిజమేనని ఆ పార్టీకి చెందిన ప్రతినిధి థామస్ అన్నారు. ఇదే బిల్లుపై మస్క్ గతంలోనూ ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడారు. దీనికి అధిక బడ్జెట్ కేటాయించాల్సి వస్తుండడం వల్ల.. ప్రభుత్వ ఖర్చులు తగ్గించాలనే డోజ్ ఆశయాలకు అది గండి కొడుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి డోజ్ తీసుకున్న చర్యలు ఈ నిర్ణయంతో వృథా అవుతాయని ఆయన నిరాశ వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలోనే డోజ్ శాఖ సారథి బాధ్యతల నుంచి మస్క్ వైదొలిగారు.

చైతన్య రథం
సినిమా
గురువారం 5 జూన్ 2025 16



# సగం.. తిరిగిచ్చేశాడు!

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల ఈ నటుడు 'జాక్' తో ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో మెప్పించలేక పోయింది. దీంతో సిద్ధూ ఓ గొప్ప నిర్ణయం తీసుకున్నారు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో సిద్ధు జొన్నలగడ్డ. వైష్ణవి చైతన్య నటించిన చిత్రం 'జాక్'. ఈ సినిమా కోసం ఈ హీరో రూ.8 కోట్లు రెమ్యూనరేషన్ తీసుకున్నారట. అయితే, సినిమా విజయం సాధించకపోవడంతో అందులో సగం పారితోషికాన్ని (రూ.4 కోట్లు) వెనక్కి ఇచ్చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయం తెలిసిన నెటిజన్లు గొప్ప మనసు చాటుకున్నారని అంటూ హీరోపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం సిద్ధూ జొన్నలగడ్డ 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై రూపొందుతోన్న ఈ సినిమా అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. మనసుని తాకే భావోద్వేగాలతో, ఊహించని మలుపులతో సాగే కథ ఇదని సినీ వర్గాలు వెల్లడించాయి.

## బ్లో అప్


రాశి సింగ్

# నిర్మాతను నిలబెట్టాలని..



ఏపీ డిప్యూటీ సీఎం, అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన నటించిన హిస్టారికల్ యాక్షన్ మూవీ 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రం కోసం పవన్ తీసుకున్న పారితోషికాన్ని తిరిగి ఇచ్చేస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన చిత్రాన్ని ఏఎం రత్నం నిర్మించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న 'హరిహర వీరమల్లు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. 2020లో అధికారికంగా సినిమా మొదలుకాగా, సుదీర్ఘ కాలం సెట్స్‌పైనే ఉండిపోయింది. క్రిష్ దర్శకత్వంలో చాలాభాగం షూటింగ్ పూర్తి చేసుకుంది. పవన్ కల్యాణ్ రాజకీయంగా బిజీ కావడంతో సినిమా మరింత ఆలస్యమవుతూ వచ్చింది. గతేడాది జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించడంతో పవన్ ఏపీ డిప్యూటీ సీఎం అయ్యారు. అప్పటినుంచి ప్రజా సేవకే ప్రథమ ప్రాధాన్యం ఇచ్చారు. అలా మరికొన్ని నెలలపాటు షూటింగ్ వాయిదా పడింది. ఎట్టకేలకు ఇటీవలే ఏఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వంలో చిత్రీకరణ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఇన్నేళ్ల పాటు సినిమా సెట్స్‌పైనే ఉండటం, నిర్మాత ఏఎం రత్నంపై ఆర్థికంగా అదనపు భారంపడింది. ఈ విషయాలను తెలుసుకున్న పవన్‌కల్యాణ్ తాను అడ్వాన్స్‌గా తీసుకున్న పారితోషికం మొత్తాన్ని తిరిగి ఇచ్చేశారు. నిర్మాతల గురించి ఆలోచించే నటుల్లో పవన్ కల్యాణ్ ముందుంటారని మరోసారి నిరూపించారు.

# తుపానులా వస్తాడట..

విజయ్ దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కింగ్డమ్' ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసుకుంది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తుండటంతో మూవీ ఎలా ఉండబోతుందా అన్న ఆసక్తి ఎక్కువవుతోంది. ఇక ఈ సినిమా రిలీజ్ విషయంలో పలు వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో 'కింగ్డమ్' మేకర్స్ వాటికి చెక్ పెట్టారు. తమ సినిమా ఎలాంటి రీషూట్ జరుపుకోవడం లేదని.. ఎలాంటి వాయిదాలు ఉండబోవని తెలిపారు. సినిమా అనుకున్నట్లుగానే సాలిడ్‌గా వస్తుందని..తుఫాను ముందు వచ్చేనిశ్శబ్దం ఇలాగే ఉంటుందని అంటున్నారు. మొత్తానికి కింగ్డమ్ చిత్రానికి సంబంధించి వస్తున్న వార్తలన్నీ కూడా ఫేక్ అని మేకర్స్ తేల్చారు. ఇక ఈసినిమాలో అందాల భామ భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తుండగా అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయిసౌజన్య ప్రొడ్యూస్ చేస్తున్నారు.



# విడుదలకు ముందే 15కోట్లు లాస్



యూనివర్సల్ హీరో కమల్ హాసన్ హీరోగా త్రిష, అభిరామి ఫీమేల్ లీడ్‌లో దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన భారీ సినిమానే థగ్ లైఫ్. ఈ సినిమా గ్రాండ్‌గా రేపు విడుదల కానుండగా ఈ మధ్యలో పలు షాకింగ్ కాంట్రవర్సీలు కూడా తప్పలేదు. ముఖ్యంగా కన్నడ రిలీజ్ విషయంలో ఉద్రిక్తత నెలకొంది. కమల్ చేసిన వ్యాఖ్యలు కన్నడ రిలీజ్‌కి అడ్డుకట్ట వేసాయి. అయితే కన్నడలో బ్యాన్ అయిన సినిమాకి అక్కడ విడుదల కాకపోవడం మూలాన 15 కోట్లు నష్టం వచ్చినట్టు తమిళ సినీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే వారం తర్వాత అక్కడ రిలీజ్ ఉంటుందని టాక్ కూడా వచ్చింది. కానీ అదేమీ సాధ్యమయ్యే పరిస్థితి కూడా లేదట. ఇక ఈ సినిమాకి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. అలాగే కమల్, ఆర్ మహేంద్రన్ నిర్మాణం వహించారు.

# 'ఫైనల్'గా భయపెట్టారు!

హాలీవుడ్ చిత్రాల్లో ఫ్రాంచైజీ చిత్రాలకు ఇండియన్ ప్రేక్షకులు ఎప్పటినుంచో పట్టంకడుతున్నారు. ఇక ఈ బాటలోనే వచ్చిన సినిమాలకు ఇక్కడి ప్రేక్షకులు మంచి రిజల్ట్ కూడా అందించారు. తాజాగా హాలీవుడ్‌లో రిలీజ్ అయిన ఓ హార్రర్ చిత్రానికి కూడా ఇండియన్ ఆడియన్స్ సూపర్ రెస్పాన్స్ అందించారు. 'ఫైనల్ డెస్టినేషన్ 6' చిత్రం ఇటీవల రిలీజై బాక్సాఫీస్ దగ్గర మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ముఖ్యంగా ఇండియన్ ప్రేక్షకుల్లో ఫైనల్ డెస్టినేషన్ ఫ్రాంచైజీ చిత్రాలపై మంచి ఆసక్తి ఉండటంతో ఈ 6వ భాగం మూవీపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో ఈ సినిమాను చూసేందుకు ప్రేక్షకులు ఇంట్రెస్ట్ చూపించారు. ఫలితంగా మూవీ ఇప్పటికే ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రూ.65 కోట్లమేర గ్రాస్ వసూళ్లు రాబట్టినట్లు తెలుస్తోంది. 'కంజ్యూరింగ్' చిత్రం తర్వాత ఈ రేంజ్‌లో ఓ హార్రర్ చిత్రానికి భారీ రెస్పాన్స్ దక్కించుకోవడం ఈ సినిమాకే సాధ్యమైందని సినీ సర్కిల్స్ చెబుతున్నాయి.

# రవితేజతో? రొమాన్స్‌కు రెడీ

రవితేజ తన లేటెస్ట్ మూవీ 'మాస్ జాతర' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాతో బాక్సాఫీస్ దగ్గర మాస్ రికార్డులు క్రియేట్ చేసేందుకు రవితేజ రెడీ అవుతున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత తన నెక్స్ట్ మూవీని కిషోర్ తిరుమల డైరెక్షన్‌లో తెరకెక్కించేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమా షూటింగ్‌ను జూన్ నెలలో ప్రారంభించేందుకు చిత్ర యూనిట్ సిద్ధమవుతుంది. అయితే, ఈ సినిమాలో హీరోయిన్‌గా ఇప్పటికే కేతిక శర్మను సెలెక్ట్ చేశారు మేకర్స్. కాగా, ఇప్పుడు ఈ సినిమాలో మరో బ్యూటీ కూడా నటిస్తుందని తెలుస్తోంది. ఈ సినిమాలో రెండో హీరోయిన్‌గా ఆషికా రంగనాథ్ నటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. 'నా సామిరంగ'తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ప్రస్తుతం 'విశ్వంభర' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఇప్పుడు మాస్ రాజా రవితేజతో రొమాన్స్‌కు రెడీ అయిన బ్యూటీ ఈ సినిమాలో ఎలాంటి పాత్రలో పోషింస్తోందనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది.



# ఆరునూరైనా.. అదేరోజున

హీరో మంచు విష్ణునుంచి రాబోతున్న భారీ చిత్రం "కన్నప్ప". విష్ణు కెరీర్లోనే భారీ బడ్జెట్ సహా తన డ్రీం ప్రాజెక్ట్ కూడా మంచి అంచనాలే నెలకొన్నాయి. ఈ చిత్రంలో పాన్ ఇండియా లెవెల్లో అనేకమంది బిగ్ స్టార్స్ కూడా ఉన్నారు. వీరిలో రెబల్ స్టార్ ప్రభాస్ సుమారు 30 నిమిషాల మేర కనిపించనున్నట్టుగా టాక్ ఉంది. అయితే ఈ చిత్రం కోసం ఆల్రెడీ సాలిడ్ ప్రమోషన్స్‌ని మేకర్స్ అండ్ టీం చేస్తుండగా మంచు విష్ణు కూడా అగ్రెసివ్‌గా ప్రమోషన్స్‌ని చేస్తున్నాడు. ఈ ప్రమోషన్స్‌లోనే తమ సినిమా రిలీజ్‌పై మాత్రం తుది క్లారిటీ ఇచ్చాడు. తన సినిమా ఎట్టి పరిస్థితుల్లో జూన్ 27నే వస్తుందని కన్ఫర్మ్ చేసాడు విష్ణు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆల్రెడీ భారీ ఈవెంట్స్‌ని తాను ప్లాన్ చేసుకున్నానని కూడా క్లారిటీ ఇస్తున్నాడు. సో ఈ అవైటెడ్ సినిమా జూన్ 27న పాన్ ఇండియా లెవెల్లో ట్రీట్ ఇవ్వనుందనే చెప్పాలి మరి!